# విశాల భారతి

తెలుగు దినపత్రిక

30-07-2026

www.vishalabharati.com
epaper.vishalabharati.com

గురువారం, హైదరాబాద్ సంపుటి:4 సంచిక: 205




## నత్తనడకన సర్

- సవరణల గడువు ఆగస్టు 3తో క్లోజ్
- డిజిటైజేషన్ ఇప్పటికీ 75శాతం దాటలేదు
- ఓట్లు పోయి పథకాలు ఆగుతాయని జనం భయం
- అధికారులు ఇళ్లకు రావడం లేదు, ఫోన్లు ఎత్తడం లేదు

02

## 7,437 పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్




- పోలీసు ఉద్యోగాల భర్తీ
- నాలుగు నోటిఫికేషన్లు
- ఏడు వేల పైచిలుకు ఖాళీలు
- ఆన్‌లైన్‌లో దరఖాస్తులు
- నిరుద్యోగుల్లో ఆశలు
- బోర్డు కీలక సూచనలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ప్రభుత్వం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న శుభవార్తను అందించింది. రాష్ట్రంలోని వివిధ విభాగాలలో భారీ సంఖ్యలో పోలీస్ ఉద్యోగాలను భర్తీ చేయడానికి అధికారికంగా రంగం సిద్ధం చేసింది. ఇందులో భాగంగానే పోలీస్ శాఖతో పాటు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ అలాగే ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ సివిల్ డిఫెన్స్ అలాగే జైళ్ల శాఖలలో ఉన్న ఖాళీల భర్తీ కోసం తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు బుధవారం నాడు ఏకంగా నాలుగు వేర్వేరు నోటిఫికేషన్లను విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం ఏడు వేల నాలుగు వందల ముప్పై ఏడు పోస్టులను భర్తీ చేయనున్నట్లు స్పష్టమైన ప్రకటన వెలువరించింది. ఈ ప్రకటన వెలువడటంతో నిరుద్యోగ వర్గాలలో ఒక్కసారిగా ఉత్సాహం సంతరించుకుంది. గత కొంతకాలంగా ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం

మిగతా 3లో..

## సైబర్ మోసాల కేసులు.. టాప్‌లో తెలంగాణ

- నాలుగేళ్లలో రెట్టింపు కంటే ఎక్కువగా ఎగిసిన ఆన్‌లైన్ మోసాలు
- ఆన్‌లైన్ బ్యాంకింగ్, కార్డ్ ఫ్రాడ్స్‌పైనే నేరగాళ్ల గురి
- సైబర్ క్రైమ్‌పై కేంద్ర హోంశాఖ రిపోర్ట్

02



> తెలంగాణ రాజకీయ రంగస్థలంపై ఇప్పుడు నల్లగొండ జిల్లా తుంగతుర్తి రాజకీయం తీవ్రమైన దుమారం రేపుతోంది. కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు అలాగే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన సంచలన వ్యాఖ్యలు పార్టీలో పెద్ద కలకలం సృష్టించాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ హైకమాండ్ ఈ వ్యవహారంపై అత్యంత తీవ్రంగా స్పందించింది. పార్టీ అంతర్గత విషయాలను బహిరంగంగా మాట్లాడటంపై అధిష్టానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. రాష్ట్రంలో పార్టీ పరువు బజారున పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. నాయకుల మధ్య సమన్వయం కొరవడటంపై సీనియర్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని భావిస్తున్నారు. ఇలాంటి వివాదాలు రాబోయే కాలంలో పార్టీకి నష్టం చేకూరుస్తాయని అధిష్టానం గట్టిగా భావించింది.

# తుంగతుర్తి ఇష్యూపై కాంగ్రెస్ సీరియస్

## తుంగతుర్తి రాజకీయం దుమారం



- హైకమాండ్ తీవ్ర స్పందన
- ఢిల్లీలో కోర్ కమిటీ భేటీ
- నివేదిక కోరిన అధిష్టానం
- డిప్యూటీ స్పీకర్ అంశం చర్చ
- నేతలకు గట్టి హెచ్చరిక

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఈ కీలక పరిణామాల నేపథ్యంలో బుధవారం నాడు దేశ రాజధాని ఢిల్లీలో అత్యవసరంగా కాంగ్రెస్ కోర్ కమిటీ సమావేశం జరిగింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు ఇతర ముఖ్య నేతలు ఈ భేటీలో పాల్గొన్నారు. తెలంగాణ రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చలు జరిపారు. తుంగతుర్తి వివాదంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. రాష్ట్రంలో పార్టీ నాయకుల మధ్య నెలకొన్న విభేదాలను తొలగించే మార్గాలపై మథనం సాగింది. ఎవరికి వారు స్వరం పెంచడం పార్టీ శ్రేణుల్లో నైతిక స్థైర్యాన్ని దెబ్బతీస్తోందని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో రాష్ట్ర తాజా రాజకీయ పరిస్థితులపై కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. బాధ్యులైన వారిపై తగిన చర్యలు ఉంటాయని సంకేతాలు పంపారు. పార్టీ శ్రేణుల్లో క్రమశిక్షణ లోపించకుండా చూడాలని జాతీయ నాయకత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా నల్లగొండ

మిగతా 3లో..

## పెద్దిని వేధిస్తున్నారు

- ఆర్ఎస్పీ సంచలన వ్యాఖ్యలు
- సివిల్ సప్లైస్ కుంభకోణం
- పెద్ది సుదర్శన్ రెడ్డి వేధింపులు
- బంకర్ బెడ్ల స్కాం బట్టబయలు
- భద్రత తొలగింపుపై నిలదీత
- కాంగ్రెస్ పాలనపై విమర్శలు



02

## 13 జిల్లాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్

- భారీ వర్షా ల హెచ్చరిక
- ఉత్తర తెలంగాణ అప్రమత్తం
- ముప్పై సెంటీమీటర్ల వాన
- గోదావరికి వరద పోటు
- ప్రాజెక్టుల్లో పెరుగుతున్న నీరు
- ఆగస్టు ఒకటి నుంచి ప్రశాంతత



02

## అమిత్ షా ఆదేశాలతోనే కాల్పులు!

- లోక్‌సభలో రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు
- విద్యార్థులపై కాల్పులకు అమిత్ షానే కారణమన్న విపక్ష నేత
- కాంగ్రెస్ నేత వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేసిన అధికార పక్షం
- ఆధారాలు లేకుండా ఆరోపిస్తే ఊరుకోమని కిరణ్ రిజిజు పట్టు
- బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదన్న రాహుల్



03

## కరీంనగర్ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు




- నేతల మధ్య పీక్స్‌కి చేరిన ఆధిపత్య పోరు
- సీనియర్లకు హ్యాండ్.. కొత్తోళ్లకే పదవులు
- పొన్నం-రాజేందర్ వర్గాల గొడవతో సిటీ కమిటీలు హోల్డ్
- 3 జాబితాల పంచాయితీతో ఇళ్ల కమిటీలు పెండింగ్
- లైబ్రరీ, టెంపుల్ బోర్డుల నియామకాలు నిల్
- పంచాయితీ తేల్చకపోతే మున్సిపల్ ఎన్నికల్లో దెబ్బే

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కరీంనగర్ కాంగ్రెస్ రాజకీయాల్లో ప్రస్తుతం అంతర్గత విభేదాలు తీవ్ర స్థాయికి చేరి రచ్చకెక్కుతున్నాయి. పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 2.5 సంవత్సరాలు దాటినా స్థానికంగా నేతల మధ్య సమన్వయం పూర్తిగా కొరవడింది. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పార్టీని గ్రౌండ్ లెవెల్లో బలోపేతం చేయాల్సిన ముఖ్య నాయకులు తమ సొంత ఆధిపత్యం కోసం తీవ్రంగా పోటీ పడుతున్నారు. గత 10 సంవత్సరాలుగా కష్టకాలంలో పార్టీ జెండా మోసి పని చేసిన నిజమైన సీనియర్ నాయకులను నిబద్ధతగల కార్యకర్తలను పూర్తిగా పక్కనబెడుతున్నారు. ఇతర పార్టీల నుంచి ఈమధ్యే వచ్చిన కొత్త నేతలకు కీలక పదవులు అప్పగిస్తుండటంతో పాత కేడర్‌లో తీవ్ర స్థాయిలో అసంతృప్తి జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా మంత్రులు ఇన్ చార్జ్ నాయకులు ఈ గ్రూపు తగవులను చక్కదిద్దకపోవడంతో ద్వితీయ శ్రేణి నాయకులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. గ్రూపు రాజకీయాల వల్ల సంస్థాగతంగా పార్టీ తీవ్రంగా నష్టపోతోందని కేడర్ ఆవేదన చెందుతోంది. తక్షణమే అధిష్ఠానం రంగంలోకి దిగి ఈ సమస్యలను పరిష్కరించాలని పార్టీ ప్రయోజనాలను కాపాడాలని స్థానిక నాయకత్వాన్ని శ్రేణులు కోరుతున్నాయి. లేకపోతే భవిష్యత్తులో

మిగతా 3లో..

## జెన్ జీ.. మోదీ నయా ప్లాన్!

- ఇన్‌స్టాగ్రామ్‌తోనే విద్యార్థులు నిరసనలకు ఏకమయ్యారు
- నీట్ లీక్‌పై ప్రధాని ఇన్‌స్టాలోనే వీడియో పెట్టారు
- మంత్రులంతా రీల్స్, మీమ్స్ వాడాలని కేబినెట్‌కు మోదీ ఆర్డర్
- నెట్ లేకున్నా బ్లూటూత్‌తో సమాచారం పంపుకున్నారు
- షార్ట్ వీడియోలతోనే యువతను రీచ్ అయ్యే వ్యూహం
- ఇకపై బీజేపీకి ఇన్‌స్టాగ్రామే మెయిన్ వెపన్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కాక్రోచ్ ఆందోళనలు కేంద్ర ప్రభుత్వానికి తీవ్ర సవాలుగా మారాయి. ఆంక్షలు ఎన్ని విధించినా వారి ఉద్యమ కార్యాచరణ లక్షలాది మందికి చేరడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషించింది. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, టెలిగ్రామ్ కంటే ఇన్‌స్టాగ్రామ్‌ను విద్యార్థులు విస్తృతంగా వాడినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. ఈ వేదిక ద్వారానే యువత ఒకటై జంతర్ మంతర్ వద్దకు వేలాదిగా చేరుకున్నారు. జెన్ జీ కి దగ్గర కావడానికి ఇన్‌స్టాగ్రామ్ అత్యంత బలమైన సాధనమని ప్రధాని మోదీ గ్రహించారు. అందుకే నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఆయన అర్ధరాత్రి వేళ ఇన్‌స్టాలో ప్రత్యేక వీడియో విడుదల చేశారు. ఆ తర్వాత రోజుల్లో కూడా మరిన్ని వీడియోలు పోస్ట్ చేయగా అవి రికార్డు వ్యూస్ సాధించాయి. కాక్రోచ్ జనతా పార్టీ ఖాతా ప్రారంభించిన

మిగతా 3లో..



## మోదీ జీ సమయం ఇవ్వండి

- తుమ్మల లేఖ
- మోదీ అపాయింట్‌మెంట్
- ఆయిల్‌పామ్ సాగు
- వంటనూనెల స్వయంసమృద్ధి
- కనీస హామీ ధర
- దక్షిణాది మంత్రుల భేటీ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** దేశవ్యాప్తంగా ఆయిల్‌పామ్ సాగు విస్తరణ వేగవంతం చేయడంతో పాటు రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి తక్షణమే అవసరమైన కీలక విధాన నిర్ణయాలపై చర్చించేందుకు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అపాయింట్‌మెంట్ ఇవ్వాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గట్టిగా కోరారు.

మిగతా 2లో..

# మోదీ జీ సమయం ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి)



ఈ మేరకు దేశ ప్రధానితో పాటు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు బుధవారం ప్రత్యేకంగా లేఖలు రాశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై చర్చించారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ ఆయిల్‌పామ్ పథకం దేశాన్ని వంటనూనెల ఉత్పత్తిలో పూర్తి స్వయం సమృద్ధి సాధించే దిశగా ముందుకు తీసుకెళ్లే అత్యంత కీలకమైన కార్యక్రమమని మంత్రి తుమ్మల తన లేఖలో ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ కేంద్ర ప్రాయోజిత పథకం అమలులో దక్షిణాది రాష్ట్రాలు అన్నీ అద్భుతమైన రీతిలో ఎంతో ముందంజలో ఉన్నాయని, దేశంలో ఇప్పటివరకు విజయవంతంగా సాగులోకి వచ్చిన మొత్తం ఆయిల్‌పామ్ విస్తీర్ణంలో ఒక్క దక్షిణాది రాష్ట్రాల వాటా ఏకంగా డెబ్బై ఐదు శాతంగా ఉందని గణాంకాలతో సహా స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. కేంద్రం నిర్దేశించిన ఒక లక్షా నలభై ఐదు వేల హెక్టార్ల ఆయిల్‌పామ్ సాగు లక్ష్యానికి గాను రాష్ట్రంలో ఇప్పటికే తొంభై ఎనిమిది వేల హెక్టార్లలో విజయవంతంగా సాగు చేపట్టామని, దీని ద్వారా దేశంలోనే మన రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందని మంత్రి తుమ్మల వివరించారు. అయితే ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతన్నలకు కనీస హామీ ధర విషయంలో తగిన రక్షణ కల్పించాలి. దిగుమతి సుంకాలపై ఒక స్థిరమైన విధానం ఉండాలి. రైతులకు నాణ్యమైన మొలకల సరఫరా సక్రమంగా జరగాలి. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ పథకం కింద అందవలసిన ఆర్థిక సహాయం వంటి పలు కీలకమైన అంశాలలో కేంద్ర ప్రభుత్వం నుండి స్పష్టమైన విధాన నిర్ణయాలు అత్యవసరంగా కావాలని ఆయన స్పష్టం చేశారు. అప్పుడే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు. దేశంలోని అన్నదాతలకు దీర్ఘకాలిక భరోసా కల్పిస్తేనే ఆయిల్‌పామ్ సాగు మరింత వేగంగా విస్తరిస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు. దీనివల్ల మన దేశం విదేశీ వంటనూనెల దిగుమతులపై ఆధారపడటం క్రమంగా తగ్గుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయసందర్భంలోనే దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ మంత్రులతో కూడిన ఒక ప్రత్యేక ప్రతినిధి బృందానికి మన దేశ ప్రధానమంత్రిని నేరుగా కలిసే అవకాశం కల్పించాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం ద్వారా అనేక సమస్యలకు త్వరగా పరిష్కారం దొరుకుతుందని ఆశిస్తున్నారు. ఆయిల్‌పామ్ రంగ అభివృద్ధికి అత్యంతావసరమైన విలువైన సూచనలు ఇస్తారు. రైతులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను నేరుగా కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ ఉన్నత స్థాయి భేటీ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు కూడా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వేరుగా లేఖ రాశారు. గౌరవ ప్రధానమంత్రితో ఈ సమావేశం త్వరగా ఏర్పాటు చేయడంలో తగిన విధంగా సహకరించాలని ఆయనను ప్రత్యేకంగా కోరారు. ఈ ఉన్నత స్థాయి భేటీ ద్వారా ఆయిల్‌పామ్ సాగు రంగాన్ని మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు. అలాగే దేశంలోని రైతన్నల ఆదాయం గణనీయంగా వృద్ధి చెందేందుకు ఒక చక్కటి మార్గం సుగమం అవుతుందని మంత్రి గట్టి ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేస్తేనే వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుందని నిరూపిస్తున్నారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు ఆయిల్‌పామ్ సాగు దోహదపడుతుంది. రాష్ట్రంలో ఉత్సాహంగా ముందుకు సాగుతున్న రైతులకు కేంద్రం అందించే మద్దతు చాలా ముఖ్యం. ఈ రంగానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న వివిధ అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లడం ద్వారా సత్వర నిర్ణయాలు వస్తాయని భావిస్తున్నారు.

## విద్యార్థిని అంజమ్మ పరీక్షపై ముగిసిన విచారణ

**విశాలభారతి, మంచిర్యాల :** పదవ తరగతి విద్యార్థిని సిద్ధి అంజమ్మ పరీక్ష కు హాజరైనట్టు తేలడం తో ఉన్నత అధికారులు విద్యార్థిని ని పాస్ చేస్తూ రిజల్ట్స్ విడుదల చేశారు. దాంతో పాటు విద్యార్థిని పరీక్షా రాసే క్రమం లో సెంటర్ లో విధులు నిర్వహించి ,విద్యార్థిని హాజరైనప్పటికీ గైర్హాజరుగా నమోదు చేస్తూ ఉన్నత అధికారులకు తప్పుడు నివేదిక సమర్పించిన సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంచిర్యాల జిల్లా విద్యశాక అధికారికి డిజి కార్యాలయం నుండి సోమవారం సర్క్యులర్ జారి అయింది. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఎంఈవో పోచయ్య తో విచారణ చేపట్టారు ,పూర్తి విచారణ అనంతరం జిల్లా కలెక్టర్ కు డీఈవో చంద్రయ్య నివేదిక సమర్పించారు. జరిగిన ఘటనలో బాధ్యుల పై జిల్లా కలెక్టర్ ఎటువంటి చర్యలు తీసుకుంటారు అనేది సందిగ్ధం నెలకొంది.మరో వైపు విద్యార్థి ,ప్రజా సంఘాలు అంజమ్మ పరిక్ష రాసే క్రమం లో విధుల్లో నిర్లక్ష్యం గా వ్యవహరించిన వారి పై కటిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు,తమ పై తప్పుడు కేసు నమోదు చేశారని, తిరిగి సంబంధిత అధికారుల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ అంజమ్మ తల్లి సిద్ధి మల్లేశ్వరి మంగళవారం నస్పూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.

# సైబర్ మోసాల కేసులు.. టాప్‌లో తెలంగాణ

**న్యూఢిల్లీ :**

దేశవ్యాప్తంగా సైబర్ మోసాల కేసులలో తెలంగాణ రాష్ట్రం టాప్ లో ఉంది. 2024లో 29,758 సైబర్ మోసాల కేసులు నమోదుకాగా.. అత్యధికంగా తెలంగాణలో 18,922 కేసులు నమోదయ్యాయి. తర్వాతి స్థానాల్లో బీహార్ (4,020), మహారాష్ట్ర (2,827), ఒడిశా (1,546) నిలిచాయని కేంద్ర హోంశాఖ తెలిపింది. ఈ మేరకు రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాజ్యసభకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. అయితే సైబర్ నేరాల్లో ఎంత డబ్బు కోల్పోయారు లేదా ఎంత రికవరీ చేశారనే పూర్తి సమాచారాన్ని ఎన్‌సీఆర్‌బీ ప్రత్యేకంగా నిర్వహించదని మంత్రి స్పష్టం చేశారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు కేంద్ర హోంశాఖ ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (I4C)ని ఏర్పాటు చేసిందని మంత్రి బండి సంజయ్ తెలిపారు. 'సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' ద్వారా 2026 జూన్ 30 నాటికి సుమారు 32.80 లక్షల ఫిర్యాదులకు సంబంధించి రూ.11,158 కోట్లకు పైగా బాధితుల సొమ్ము కాపాడగలిగినట్లు ఆయన పేర్కొన్నారు.

**పెరుగుతున్న సైబర్ నేరాలు..**

ప్రతి ఏటా సైబర్ నేరాలు పెరుగిపోతున్నట్లుగా కేంద్రం పేర్కొంది. 2020లో దేశవ్యాప్తంగా 10,395 కేసులు నమోదు కాగా 2021లో 14,007 కేసులు,



2022లో 17,470, 2023లో 19,466, 2024లో 29,758 కేసులు నమోదైనట్లు వెల్లడించింది. సైబర్ నేరాల్లో అత్యధికంగా ఆన్‌లైన్ బ్యాంకింగ్ ఫ్రాడ్స్ అత్యధికంగా ఉన్నట్లు తెలిపింది. 2024లో ఆన్‌లైన్ బ్యాంకింగ్ ఫ్రాడ్స్ కేసులు 4,659 నమోదు కాగా, క్రెడిట్/డెబిట్ కార్డ్ మోసాలు 3,829, మార్కెటింగ్/పెట్టుబడుల పేరిట మోసాలు 3,044, ఏటీఎం మోసాలు 1,659, ఫేక్ కాల్స్/విషింగ్ 1,264, గేమింగ్ యాప్స్/వెబ్‌సైట్ మోసాలు 1,019, ఓటీపీ ఫ్రాడ్స్ 965, ఈవాలెట్/యూపీఐ మోసాలు 723 నమోదైనట్లు వెల్లడించింది.

# 'పెద్ది'ని వేధిస్తున్నారు




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో ప్రస్తుతం తీవ్ర సంచలనం సృష్టిస్తున్న పరిణామాలపై బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టమైన ప్రకటన చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో భారీ ఎత్తున అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. పౌరసరఫరాల శాఖలో సుమారుగా పదకొండు వందల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బహిర్గతం చేశారని తెలిపారు. ఈ సంచలన విషయాలు బయటపెట్టిన తరుణం నుంచే ఆయనపై కక్షసాధింపు చర్యలు ప్రారంభమయ్యాయని ఆరోపించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులతోనూ, అలాగే ఆయన సోదరులతోనూ మరియు సన్నిహితులతోనూ ప్రత్యేకంగా మాట్లాడిన తర్వాతే ఈ విషయాలు పూర్తి స్పష్టతకు వచ్చాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ తీరును తీవ్రంగా ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ కక్షసాధింపు రాజకీయాలపై ప్రజల ముందు అన్ని నిజాలు ఉంచుతామని ఆయన హెచ్చరించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి గతంలో సివిల్ సప్లైస్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించిన కాలంలో, ప్రస్తుత డీజీపీ సీవీ ఆనంద్ అదే శాఖకు కమిషనర్‌గా సేవలు అందించారని గుర్తుచేశారు. గడిచిన కాలంలో సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్‌లో వేల కోట్ల రూపాయల కుంభకోణాలు జరిగాయని చెప్పారు. పేదల బియ్యం రాబందుల పాలు కారాదనే ఉద్దేశంతో ఒక అద్భుతమైన ప్రణాళికను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అందించామని వివరించారు. రెండు వేల ఇరవై మూడవ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత సివిల్ సప్లైస్‌లో పదకొండు వందల కోట్ల రూపాయల స్కాం జరిగిందని గుర్తించారన్నారు. ఈ అవినీతి బాగోతాన్ని పెద్ది సుదర్శన్ రెడ్డి స్వయంగా తెలుసుకొని ప్రభుత్వ పెద్దలకు అలాగే ఉన్నతాధికారులకు అధికారికంగా లేఖలు రాశారని తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు పూర్తి వివరాలు తెలిపి, హైకోర్టులోనూ మరియు సుప్రీంకోర్టులోనూ న్యాయపోరాటం కోసం పిటిషన్లు వేశారు. ఈ పరిణామాలు అన్నీ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపేలా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. పాఠశాల విద్యాశాఖలో జరిగిన మరో భారీ అవినీతిని కూడా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పత్రికా సమావేశంలో బయటపెట్టారు. కేవలం పదిహేడు వేల రూపాయల విలువైన ఒక బంకర్ బెడ్‌ను ఏకంగా ముప్పై మూడు వేల రూపాయల భారీ ధరకు కొనుగోలు చేశారని వివరించారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బడా కాంట్రాక్టర్లు కలిసి వందల కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ అక్రమ సంపాదనలో కొంత భాగం ఢిల్లీ పెద్దలకు కూడా ముట్టజెప్పారని పెద్ది సుదర్శన్ రెడ్డి పక్కా ఆధారాలతో బట్టబయలు చేశారని తెలిపారు. ఈ కుంభకోణాలన్నింటిలో తాము దొరికిపోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్పష్టంగా అర్థమైందని ఆయన విమర్శించారు. అప్పటి నుంచి కక్ష కట్టి పెద్ది సుదర్శన్ రెడ్డి వెపన్ లైసెన్స్‌ను రద్దు చేయించారని ధ్వజమెత్తారు. నిత్యం ఆయన్ను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తూ భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. పెద్ది సుదర్శన్ రెడ్డిని ఇబ్బంది పెడుతున్నారనడానికి ముఖ్యమంత్రి సన్నిహితుడు ఫహీం ఖురేషీ ప్రధాన కారణమని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన ఎంతటి క్రూరంగా మారుతుందో చెప్పడానికి ఈ ఉదంతం ఒక నిదర్శనమని పేర్కొన్నారు. నర్సంపేట ప్రాంతంలో నివసించే కొందరు వ్యాపారస్తులు వాసవి బిల్డర్స్ సంస్థకు కొంత భూమిని విక్రయించారు. అయితే ఆ నిర్దిష్ట భూమిపై ముఖ్యమంత్రి సన్నిహితుడు ఫహీం ఖురేషీ కన్ను పడిందని తెలిపారు. వాసవి బిల్డర్స్‌కు చెందిన విజయ్ కుమార్ మరియు ఫహీం ఖురేషీ కలిసి సైబరాబాద్ ఈవోడబ్ల్యూలో ప్రత్యేకంగా కేసులు పెట్టించారన్నారు. నర్సంపేటలోని సుదర్శన్ రెడ్డి సన్నిహితులైన వ్యాపారస్తులను సైతం పోలీస్ స్టేషన్‌కు పిలిపించి చిత్రహింసలకు గురిచేశారని ఆరోపించారు. ఆ విచారణలో పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు బలవంతంగా చెప్పాలని తీవ్రంగా వేధించారని వెల్లడించారు. ఈ కుట్రలో భాగంగానే సుదర్శన్ రెడ్డిని నిందితుడిగా చేర్చాలని ముందస్తు ప్లాన్ వేశారని ఆయన తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వేధింపులపై బాధితులు నేరుగా సీవీ ఆనంద్‌కు ఫోన్ చేసినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. తన చేతిలో ఏమీ లేదని, అంతా ఫహీం ఖురేషీ అలాగే ముఖ్యమంత్రి కార్యాలయం చూసుకుంటున్నాయని చెప్పి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. గురుకుల బంకర్ బెడ్ల కుంభకోణం గురించి పెద్ది సుదర్శన్ రెడ్డి ధైర్యంగా మాట్లాడినందుకే ఇంతలా వేధించారని స్పష్టం చేశారు. మరోవైపు దేశంలో నక్సలిజం పూర్తిగా తగ్గిపోయిందని చెబుతూ బుల్లెట్ ప్రూఫ్ కార్లను తొలిగిస్తున్నామని డీజీపీ ప్రకటిస్తున్నారని గుర్తుచేశారు. కానీ పొరుగున ఉన్న కర్ణాటక రాష్ట్రంలో మంత్రులకు కనీసం బుల్లెట్ ప్రూఫ్ కార్లు కూడా లేవని ఉదహరించారు. మరి తెలంగాణలో మాత్రం మంత్రులకు అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎందుకు ప్రత్యేక బుల్లెట్ ప్రూఫ్ కార్లు కేటాయించారని నిలదీశారు. బీఆర్ఎస్ నాయకులకు ఒక చట్టం మరియు కాంగ్రెస్ నాయకులకు వేరే చట్టం ఉంటుందా అని ప్రశ్నించారు. ఈ పక్షపాత వైఖరిపై తాము కచ్చితంగా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో అధికారిక భద్రత కేటాయింపులపై కూడా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రమైన విమర్శలు గుప్పించారు. మైనంపల్లి హన్మంతరావు ఎలాంటి కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహించారని ఆయనకు రెండు ప్లస్ రెండు సెక్యూరిటీ ఇచ్చారని ప్రశ్నించారు. ఏ తీవ్రవాద సంస్థ లేదా మావోయిస్టులు ఆయనను టార్గెట్ చేశారని నిలదీశారు. కొండా మురళి ఎమ్మెల్సీ కాదు మరియు కార్పొరేషన్ చైర్మన్ కూడా కాకపోయినా ఆయనకు రెండు ప్లస్ రెండు సెక్యూరిటీ ఎలా కేటాయించారని అడిగారు.

# నత్తనడకన 'సర్'

- సవరణల గడువు ఆగస్టు 3తో క్లోజ్
- డిజిటైజేషన్ ఇప్పటికీ 75శాతం దాటలేదు
- ఓట్లు పోయి పథకాలు ఆగుతాయని జనం భయం
- అధికారులు ఇళ్లకు రావడం లేదు, ఫోన్లు ఎత్తడం లేదు
- నగరంలో 60శాతం పనులు కూడా కాలేదు
- సరిపడా ఫారాలు లేక, గ్రౌండ్‌లో ప్లానింగ్ మిస్ అయింది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ ముగింపునకు చేరుకుంటోంది. ఎన్నికల సంఘం నిర్ణయించిన గడువు పూర్తి కావడానికి కేవలం ఆరు రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఇప్పటికే పది రోజుల సమయం పొడిగించినందున ఇకపై ఎట్టి పరిస్థితుల్లోనూ తేదీలను పొడిగించే ప్రసక్తే లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. అయితే క్షేత్ర స్థాయిలో పరిస్థితి మాత్రం తీవ్ర ఆందోళనకరంగా మారింది. ఆగస్టు 3వ తేదీ నాటికి ఎన్యూమరేషన్ ప్రక్రియ వంద శాతం పూర్తి కావాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 75 శాతం డిజిటైజేషన్ మాత్రమే పూర్తయింది. మిగిలిన 25 శాతం పనిని ఈ కొద్ది రోజుల్లో ఎలా పూర్తి చేస్తారనేది పెద్ద ప్రశ్నగా మారింది. క్షేత్ర స్థాయిలో పని సాగుతున్న తీరును గమనిస్తే నిర్ణీత సమయంలోగా లక్ష్యం నెరవేరడం కష్టంగానే కనిపిస్తోంది. ఈ మందకొడి వేగం ప్రజల్లో తీవ్ర ఆందోళనను నింపుతోంది. ఓటరు జాబితాలో తమ పేరు గనుక మిస్ అయితే ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిచిపోతాయేమోనన్న భయం ప్రజలను వెంటాడుతోంది. ఉచిత బియ్యం, రేషన్ కార్డులు రద్దవుతాయనే ప్రచారంతో సామాన్యులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. రాజకీయ నాయకులు కూడా తమ ఓటు హక్కును కాపాడుకోవాలని పదే పదే హెచ్చరిస్తున్నారు. కానీ బాధ్యతగా ప్రతి ఇంటికీ వచ్చి వివరాలు సేకరించాల్సిన బూత్ లెవల్ ఆఫీసర్లు చాలా ప్రాంతాల్లో ఎక్కడా కనిపించడం లేదు. కొన్ని ప్రదేశాల్లో ఎన్యూమరేషన్ ఫారాలు కూడా సరిగ్గా పంపిణీ చేయలేదు. హైదరాబాద్ లాంటి మహానగరంలో ఓటర్లు సొంతంగా బీఎల్వోలకు ఫోన్లు చేస్తున్నా వారు లిఫ్ట్ చేయడం లేదు. అధికారులు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్లు ఉన్నా ఉపయోగం లేకుండా పోయాయి. అధికారులు చూపిస్తున్న బాధ్యతారాహిత్యం వల్ల అసలైన ఓటర్లు తమ హక్కును కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఈ సంస్కరణల వల్ల ఇప్పటికే పలు రాష్ట్రాల్లో లక్షలాది ఓట్లకు కోత పడింది. తెలంగాణలో కూడా దాదాపు 30 లక్షలకు పైగా ఓటర్ల పేర్లు తొలిగించబడతాయనే అనుమానాలు బలపడుతున్నాయి. సవరణ ప్రక్రియ ప్రారంభమై 40 రోజులు దాటినా పనులు వేగవంతం కాలేదు. గడిచిన వారం రోజుల్లో డిజిటైజేషన్ వేగం రోజుకు 1 శాతం కంటే తక్కువగా నమోదైంది. మిగిలిన ఆరు రోజుల్లో పని పూర్తి కావాలంటే ప్రతిరోజూ సగటున 4 శాతం చొప్పున డిజిటైజేషన్ జరగాల్సి ఉంది. ప్రస్తుత వేగాన్ని బట్టి చూస్తే ఇది ఆచరణలో సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఇచ్చిన వివరణలు కూడా ఏమాత్రం సంతృప్తికరంగా లేవు. అధికారులకు అడ్రస్లు దొరకడం లేదనడం వారి ముందస్తు ప్రణాళికారాహిత్యానికి స్పష్టమైన నిదర్శనం. సరియైన సన్నాహాలు లేకుండా చేపట్టిన ఈ ప్రక్రియ వల్ల ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాజధాని పరిధిలో నమోదు శాతం మరీ దారుణంగా ఉంది. హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల్లో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ఇప్పటివరకు 60 శాతం కూడా దాటకపోవడం గమనార్హం. పొరుగున ఉన్న రంగారెడ్డి జిల్లాలో కేవలం 61 శాతంతో సరిపెట్టుకుంది. ఫారాల పంపిణీ పూర్తయినా డేటా డిజిటైజ్ కాకపోవడానికి బీఎల్వోల అలసత్వమే ప్రధాన కారణం. క్షేత్రస్థాయిలో భాషా సమస్యలు కూడా తలెత్తాయి. ఉర్దూ, హిందీ భాషల్లో ఫారాలను ముద్రించకపోవడం, ఇంగ్లీష్, తెలుగు ఫారాలు సరిపడా అందుబాటులో లేకపోవడం పెద్ద లోపంగా మారింది. గ్రౌండ్ లెవెల్లో పొలిటికల్ ఏజెంట్లు, జీహెచ్ఎంసీ సిబ్బంది సమన్వయం లోపించింది. అధికారుల అంచనాలకు, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు మధ్య భారీ వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తోంది. సరైన ప్రణాళిక, సిబ్బంది సమన్వయం లేకపోవడంతోనే ఈ పరిస్థితి తలెత్తిందని చాలా స్పష్టమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉండగా, లెక్కలను పరిశీలిస్తే డిజిటైజేషన్ వేగం ఎంత నెమ్మదిగా ఉందో అర్థమవుతుంది. అధికారిక డేటా ప్రకారం జులై 19 నాటికి 2,19,23,435 ఫారాలు అంటే 64.81 శాతం నమోదు అయ్యాయి. ఎనిమిది రోజుల వ్యవధి తర్వాత, జూలై 27 నాటికి ఈ సంఖ్య 2,54,13,878 రూపంలో 75.13 శాతానికి చేరుకుంది. ఆ తర్వాతి రోజు జులై 28 నాటికి 2,56,36,498 ఫారాలు అంటే 75.79 శాతం మాత్రమే పూర్తయ్యాయి. రోజుకు 1 శాతం లోపే పురోగతి సాధిస్తుంటే, రాబోయే ఆరు రోజుల్లో 100 శాతం మార్కును అందుకోవడం దాదాపు అసాధ్యం. ఆందోళనలో ఉన్న సామాన్య ఓటర్లకు ఈ గందరగోళం నుండి ఉపశమనం కలిగించేలా అధికారులు వెంటనే తగిన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




# 13 జిల్లాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



తెలంగాణ రాష్ట్రంలో మరోసారి భారీ వర్షాలు ముంచెత్తేందుకు వాతావరణ పరిస్థితులు పూర్తిగా అనుకూలంగా మారాయి. ఉత్తర తెలంగాణలోని పదమూడు జిల్లాల్లో ఒక్కసారిగా హఠాత్తుగా వరదలు సంభవించే తీవ్రమైన ప్రమాదం పొంచి ఉంది. బుధవారం రాత్రి మొదలుకుని గురువారం ఉదయం వరకు ఆయా ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని వాతావరణ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో ఒక్కసారిగా కుంభవృష్టి కురిసే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈ కీలక వివరాలను ప్రముఖ తెలంగాణ వెదర్ మ్యాన్ బాలాజీ అధికారికంగా ప్రకటించారు. అయితే రాబోయే కాలంలో పరిస్థితి మారనుందని ఆయన తెలిపారు. ఆగస్టు మొదటి తేదీ నుంచి రాష్ట్రంలో పెద్దగా వర్షాలు ఉండకపోవచ్చని ఆయన సంతోషకరమైన వార్త వెల్లడించారు. ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని అధికారులు సూచిస్తున్నారు. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉత్తర తెలంగాణకు చెందిన ఆదిలాబాద్ అలాగే మంచిర్యాల, నిర్మల్, కొమురం భీం, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో బుధవారం రాత్రి మొదలుకుని గురువారం ఉదయం వరకు అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని బాలాజీ వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లో ముప్పై నుంచి నలభై సెంటిమీటర్ల మేర అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. దీంతో గోదావరి తీరంలో ఉన్న ప్రతీ గ్రామంలో మెరుపు వరదలు సంభవించే ప్రమాదం ఉందని తీవ్రంగా హెచ్చరించారు. ఇక సంగారెడ్డి అలాగే మెదక్, సిద్దిపేట, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. మిగిలిన తెలంగాణ జిల్లాల్లో ముసురు నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెదర్ మ్యాన్ హెచ్చరించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు పదే పదే విజ్ఞప్తి చేస్తున్నారు. నిన్నటి నుంచి కురుస్తున్న వర్షాలతో ఇప్పటికే గోదావరి నదిలోకి భారీగా ఇన్ ఫ్లో క్రమంగా పెరుగుతున్నది. ఎగువన కురుస్తున్న కుంభవృష్టి వానలతో ప్రాణహిత నది కూడా నిండుగా ప్రవహిస్తున్నది. ఈ నేపథ్యంలోనే బుధవారం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన నంది మేడారం అలాగే గాయత్రి పంప్ హౌస్‌లలోని రెండు మోటర్ల ద్వారా ఆరు వేల మూడు వందల క్యూసెక్కుల నీటిని విజయవంతంగా ఎత్తిపోస్తున్నారు. శ్రీ పాద ఎల్లంపల్లి రిజర్వాయర్‌లోకి బుధవారం సాయంత్రం ఆరు గంటలకు అరవై ఆరు వేల నూట ఇరవై ఆరు క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తున్నది. మొత్తం ఇరవై టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యానికి గాను ప్రస్తుతం ఇక్కడ పదకొండు టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. చనాకా కొరాట బ్యారేజీలోకి పందొమ్మిది వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తున్నది. సీతమ్మ సాగర్‌లోకి లక్ష క్యూసెక్కుల నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నది. సమ్మక్క బ్యారేజీలోకి లక్షా ముప్పై ఆరు వేల క్యూసెక్కుల భారీ ఇన్ ఫ్లో వచ్చి చేరుతున్నది. కడెం ప్రాజెక్టులోకి పదకొండు వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో ప్రవహిస్తున్నది. కాగా ఈ రాత్రి కురిసే భారీ వర్షాలతో గోదావరికి అనుసంధానమై ఉన్న ఉప నదులు అలాగే వాగుల్లోకి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరే అవకాశం ఉన్నది. నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్లవద్దని అధికారులు స్పష్టం చేశారు. పశువులను కాపరులు సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అధికార యంత్రం సిద్ధంగా ఉంది. సహాయక చర్యల కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. అత్యవసర సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్లను అందుబాటులో ఉంచారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని యంత్రాంగం భరోసా ఇస్తోంది. ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని కోరుతున్నారు. అధికారులకు ప్రజలు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రాణనష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు పకడ్బందీగా చేపట్టారు. పోలీసు శాఖ కూడా రంగంలోకి దిగి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. కలెక్టరేట్లలో ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేస్తున్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా యంత్రాంగం అప్రమత్తంగా ఉంది. ఈ కష్టకాలంలో ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసా ఇస్తున్నారు. తాగునీటి సరఫరా అలాగే విద్యుత్ అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తి చేశారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని కూడా పూర్తి స్థాయిలో అప్రమత్తం చేశారు.ఆగస్టు మొదటి తేదీ నుంచి వర్షాల తీవ్రత పూర్తిగా తగ్గిపోయి సాధారణ వాతావరణం ఏర్పడే అవకాశం ఉండటంతో అంతా ఊపిరి పీల్చుకుంటున్నారు. అప్పటివరకు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండటమే ఏకైక మార్గమని నిపుణులు తేల్చిచెబుతున్నారు. వరద ఉధృతి తగ్గే వరకు ఎవరూ నది దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరిస్తున్నారు. అధికారుల సూచనలను సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని కోరుతున్నారు. రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సలహాలు ఇస్తున్నారు.



## రిటైర్డ్ ఉపాధ్యాయుడు అబ్దుల్ ఖాదర్ కు ఘన నివాళి

### సిపిఐ (ఎం) మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్

**మరిపెడ, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం స్థానిక బండ్ల కేంద్రం లోని రిటైర్డ్ ఉపాధ్యాయుడు అబ్దుల్ ఖాదర్ కి సిపిఎం మండల ప్రతినిధి బృందం ఘన నివాళులు అర్పించడం జరిగిందని సిపిఐ ఎం మండల కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు, ఖాదర్ 2006న అబ్బాయిపాలెం ప్రాథమిక పాఠశాలలో, పదవి విరమణ పొందాలని అదే విధంగా ఆయనకు ఇద్దరు కుమారులు, పెద్ద కుమారుడు అబ్దుల్ అజీజ్ ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నారు, ప్రస్తుతం ఈయన డోర్నకల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు, చిన్న కుమారుడు అబ్దుల్ రషీద్, భారత కమ్యూనిస్టు పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్నారు, అదే విధంగా ఖాదర్ కి ఇద్దరు కుమారులు కూడా ఉన్నారు, ఖాదర్ గారు ఉపాధ్యాయ వృత్తిలో అనేక మంది విద్యార్థిని విద్యార్థులకు విద్యను బోధించి ఎంతో మందిని ప్రయోజకులుగా తీర్చిదిద్దారని కొనియాడారు అతడు ఉపాధ్యాయుడుగా ఉన్నప్పుడు ఎంతో శ్రద్ధతో పాఠశాలకు వెళ్లేవారని అదేవిధంగా బాధ్యతతో ఉపాధ్యాయ వృత్తిని చేశారని గుర్తు చేశారు అలాంటి వ్యక్తి ఈరోజు మనతో లేకపోవడం వారి కుటుంబానికే కాక సమాజాన్ని కూడా ఎంతో తీరని లోటు అని మధు వివరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న కందాల రమేష్ తాటికొండ అనంత చారి, వే టు న్యూస్ విలేకర్ సత్తార్ భాష వీరారం శాఖ సత్యం, దొంతు మమత తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు




( మొదటిపేజీ తరువాయి )

రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. పరిస్థితి చెయ్యిదాటుతోంది. కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా వైద్యుల అంజన్ కుమార్‌కు బాధ్యతలు అప్పగించడం వెనుక పెద్ద రాజకీయ పోరు సాగింది. అసెంబ్లీ ఇన్ చార్జ్ కాటంశెట్టి రాజేందర్ రావు గట్టి పోటీ ఇచ్చినప్పటికీ మంత్రి పొన్నం ప్రభాకర్ మద్దతుతో అంజన్ కుమార్‌కే పదవి దక్కింది. ప్రతి డివిజన్‌కు 10 మంది చొప్పున కార్యవర్గాన్ని ఎంపిక చేసి పీసీసీకి నివేదిక అందించారు. నిజమైన సీనియర్లను తొలగించి స్వంత అనుచరులకే పీఠాలు వేశారనే విమర్శలతో నియామకాలు ఆగిపోయాయి. రాజేందర్ రావు సైతం పీసీసీకి మరొక 2వ ప్రత్యేక జాబితాను అందించడంతో సమస్య మరింత జటిలంగా మారింది. ఈ రెండు నివేదికల వల్ల పీసీసీ నాయకత్వం నిర్ణయం తీసుకోలేక కమిటీలను హోల్డ్‌లో పెట్టింది. నిర్దిష్ట గడువు దాటినా నేటికీ కమిటీల రూపకల్పన పూర్తికాకపోవడంపై కార్యకర్తలు మండిపడుతున్నారు. అధిష్టానం జాప్యం చేయడం వల్ల డివిజన్ స్థాయిలో పార్టీ కార్యకలాపాలు మందగించాయి. అగ్రనేతల వ్యక్తిగత అజెండాల వల్ల కష్టపడే కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందని స్థానిక కేడర్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. వెంటనే ఈ 2 జాబితాల వివాదాన్ని తేల్చి కమిటీలను ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లా స్థాయి నుంచి కార్పొరేషన్ స్థాయి వరకు పలు నామినేటెడ్ పదవులు దక్కుతాయని ఆశించిన సీనియర్లకు నిరాశే మిగిలింది. ముఖ్యంగా డెయిరీ, లైబ్రరీ, దేవాలయ కమిటీల నియామకాలు చేపట్టకపోవడంపై శ్రేణుల్లో అసంతృప్తి పెరిగిపోతోంది. సుదీర్ఘకాలం పార్టీకి సేవ చేసిన వారిని కాదని ఇతర పార్టీల నుంచి చేరిన కొత్త నాయకులకే పదవులు కట్టబెడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. గత 4 సంవత్సరాలుగా కష్టపడిన నాయకులను పక్కనపెట్టి 3 నెలల క్రితం వచ్చిన వారికి ప్రాధాన్యమివ్వడం శోచనీయం. గ్రంథాలయ, టెంపుల్ కమిటీల భర్తీపై అధిష్ఠానం అస్సలు దృష్టి సారించకపోవడం పట్ల కేడర్ తీవ్ర ఆగ్రహంతో ఉంది. కష్టకాలంలో జెండా మోసిన వారికి గుర్తింపు ఇవ్వకుండా వలస నేతలకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారని విమర్శిస్తున్నారు. దీనివల్ల పార్టీ కోసం పనిచేసే వారి సంఖ్య తగ్గిపోయే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ ఇలాంటి నిర్ణయాలు దెబ్బతీస్తాయని హెచ్చరిస్తున్నారు. తక్షణమే పాత కాంగ్రెస్ వాదులకు పదవులు కేటాయించి వారిలో ఆత్మవిశ్వాసం నింపాలని కోరుతున్నారు. లేకపోతే ముందుముందు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనబోమని హెచ్చరిస్తూ ముఖ్య నేతలకు అల్టిమేటం జారీ చేస్తున్నారు. స్పష్టత రావులసి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కమిటీల ఎంపిక ప్రక్రియ కరీంనగర్‌లో తీవ్ర వివాదాస్పదంగా మారింది. అసెంబ్లీ ఇన్ చార్జ్, డీసీసీ చీఫ్ మధ్య విడివిడి జాబితాల తగాదా నడుస్తోంది. జిల్లాకు చెందిన 3 మంది ముఖ్య నేతలు తమ అనుచరులకే కమిటీల్లో స్థానం దక్కాలని పీటముడి వేశారు. గతంలో పొన్నం శ్రీనివాస్, నరేందర్ రెడ్డి రూపొందించిన 1 జాబితాను ఇన్ చార్జ్ మంత్రి ఉత్తమ్‌కు అందించినా అది పెండింగ్‌లోనే ఉండిపోయింది. ప్రస్తుతం సిటీ అధ్యక్షుడు అంజన్ కుమార్, ఇన్ చార్జ్ మంత్రి ఉత్తమ్, మంత్రి పొన్నం ప్రభాకర్ వద్దకు 3 వేర్వేరు జాబితాలు చేరాయి. ఈ ముగ్గురు నేతల మధ్య సమన్వయం లేకపోవడంతో ఇందిరమ్మ కమిటీల నియామకం ముందుకు సాగడంలేదు.

## కార్మికుడు రవికుమార్ మరణానికి సింగరేణి యాజమాన్యమే బాధ్యత వహించాలి

**విశాలభారతి, బెల్లంపల్లి:** బెల్లంపల్లి శాంతిఖని గనిలో హాలో ఆపరేటర్ గా పని చేస్తున్న బి .రవికుమార్ బుధవారం ఉదయం చాతి నొప్పితో బాధపడుతూ బెల్లంపల్లి సింగరేణి ఐడియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అత్యవసర చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. కార్మికుని మృతికి ఎవరు బాధ్యత వహిస్తారని టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి టీ .మణి రామ్ సింగ్, టిడిపి పట్టణ అధ్యక్షులు గజ్జి దుర్గయ్య, సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్ ఆసుపత్రి వైద్యులను నిలదీశారు. ఆసుపత్రిలో కార్డియాలజిస్ట్ లేనందువల్లే ఈ ఘటన జరిగిందని ఆరోపించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే సింగరేణి ఏరియా ఆసుపత్రిని పట్టించుకోకపోవడం వల్లే ఇక్కడ అత్యవసర వైద్యులు అందుబాటులో ఉండడం లేదని వారు ఆరోపించారు. సింగరేణి గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘాల నాయకులు చొరవ తీసుకొని ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు.

# 7,437 పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్



( మొదటిపేజీ తరువాయి )

తీవ్రంగా శ్రమిస్తున్న అభ్యర్థులకు ఇది నిజంగా పెద్ద ఊరటనిచ్చే పరిణామం అని చెప్పవచ్చు. వివిధ విభాగాల వారీగా భర్తీ చేయనున్న ఖాళీల వివరాలను రిక్రూట్‌మెంట్ బోర్డు అత్యంత స్పష్టంగా వెల్లడించింది. పోలీస్ శాఖలో అత్యధికంగా ఐదు వేల యాభై పోస్టులు అందుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో సబ్ ఇన్‌స్పెక్టర్ సివిల్ పోస్టులు నూట నలభై ఎనిమిది ఉండగా, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ విభాగంలో ఇరవై తొమ్మిది పోస్టులు ఉన్నాయి. అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎఫ్‌పీబీ విభాగంలో ఇరవై మూడు పోస్టులు భర్తీ చేయనున్నారు. ఇక కానిస్టేబుల్ విభాగం విషయానికి వస్తే సివిల్ కానిస్టేబుల్ పోస్టులు మూడు వేల ఆరు వందల తొంబై ఏడు, ఏఆర్ కానిస్టేబుల్ పోస్టులు వెయ్యి యాభై రెండు ఉన్నాయి. ఎస్‌ఏఆర్‌సీపీఎల్ విభాగంలో ఇరవై నాలుగు పోస్టులు, డ్రైవర్ పీటీవో ఇరవై పోస్టులు, మెకానిక్ పీటీవో ఏడు పోస్టులు ఉన్నట్లు బోర్డు పేర్కొన్నది. ఈ లెక్కలన్నీ అభ్యర్థులకు పూర్తి స్పష్టతను ఇస్తున్నాయి. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ విభాగంలో మొత్తం వెయ్యి నాలుగు వందల ఇరవై నాలుగు పోస్టులు ఉన్నట్లు బోర్డు తెలిపింది. వీటిలో సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు నలభై నాలుగు కాగా, కానిస్టేబుల్ పోస్టులు వెయ్యి మూడు వందల ఎ□□బైగా ఖరారు చేశారు. అదేవిధంగా ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ అలాగే సివిల్ డిఫెన్స్ విభాగంలో ఏడు వందల తొంబై ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ అయింది. ఇందులో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పోస్టులు ముప్పై తొమ్మిది ఉండగా, ఫైర్ ఫైటర్ పోస్టులు ఏడు వందల యాభై ఒకటి ఉన్నాయి. జైళ్లు అలాగే కరెక్షనల్ సర్వీస్ విభాగంలో మరో రెండు వందల ఇరవై మూడు పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిలో డిప్యూటీ జైలర్ మెన్స్ పోస్టులు పద్నాలుగు, డిప్యూటీ జైలర్ మహిళలు ఒకతి, వార్డర్ పురుషులు నూట తొంబై ఆరు, వార్డర్ మహిళలు పన్నెండు పోస్టులు ఉన్నాయి. ప్రతి విభాగానికి సంబంధించిన ఖాళీల సంఖ్యను బోర్డు స్పష్టంగా ప్రకటించింది. అభ్యర్థులు ఈ ఉద్యోగాల కోసం ఆన్‌లైన్ విధానంలో మాత్రమే దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందని రిక్రూట్‌మెంట్ బోర్డు వెల్లడించింది. త్వరలోనే దరఖాస్తుల స్వీకరణకు సంబంధించిన ఖచ్చితమైన తేదీలను అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలిపింది. అర్హత కలిగిన ప్రతి అభ్యర్థి కూడా నోటిఫికేషన్‌లో పేర్కొన్న అన్ని రకాల నిబంధనలను క్షుణ్ణంగా చదువుకుని దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. దరఖాస్తు ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా అవసరమయ్యే అన్ని ధ్రువపత్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని బోర్డు హెచ్చరించింది. సరైన పత్రాలు లేకపోతే దరఖాస్తు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంటుందని గుర్తుంచుకోవాలి. అభ్యర్థులు ఆందోళన చెందకుండా ప్రశాంతంగా తమ సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేసుకోవాలి. సరైన సమాచారంతో దరఖాస్తును సమర్పిస్తే ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సులభంగా ప్రక్రియ ముగుస్తుంది. తెలంగాణ స్థానిక అభ్యర్థులకు సంబంధించి కొన్ని ప్రత్యేక ధ్రువీకరణ పత్రాలు అత్యంత కీలకం కానున్నాయి. ఎస్సీ అలాగే ఈడబ్ల్యూఎస్ అలాగే బీసీ నాన్ క్రీమీలేయర్ సర్టిఫికెట్లు విధిగా సమర్పించాలి. వీటితో పాటు స్థానికత ధ్రువీకరణ పత్రాలు అలాగే ఇతర ప్రత్యేక కేటగిరీ సర్టిఫికెట్లు అవసరమైతే అధికారులకు అందజేయాల్సి ఉంటుందని బోర్డు పేర్కొంది. అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తుకు ముందే ఏదైనా ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ సర్జన్ ద్వారా వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిది. శారీరక అలాగే వైద్య ప్రమాణాలకు తాము పూర్తిగా అనుగుణంగా ఉన్నామో లేదో ముందే నిర్ధారించుకోవాలని రిక్రూట్‌మెంట్ బోర్డు సూచించింది. వైద్య పరీక్షల నివేదికలను భద్రపరుచుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవచ్చు. శారీరక దారుఢ్య పరీక్షల సమయంలో ఈ నివేదికలు ఎంతో ఉపయోగపడతాయి. రాష్ట్రంలో ఒకేసారి పోలీస్ అలాగే భద్రతా విభాగాలలో ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు రావడంతో నిరుద్యోగ అభ్యర్థుల్లో కొత్త ఆశలు చిగురించాయి. కష్టపడి చదివే యువతకు ఇది ఒక సువర్ణావకాశం అని చెప్పవచ్చు. ఇప్పటి నుంచే పట్టుదలతో ప్రిపరేషన్ మొదలుపెడితే విజయం సాధించడం చాలా సులభం అవుతుంది. నిపుణుల సలహాలు తీసుకుంటూ నిత్యం ప్రాక్టీస్ చేయడం ద్వారా మంచి మార్కులు పొందవచ్చు. శారీరక దారుఢ్య పరీక్షల కోసం కూడా ఇప్పటి నుంచే రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ప్రారంభించాలి. ప్రభుత్వ శాఖలలో ఉద్యోగం సాధించి తమ భవితను బంగారుమయం చేసుకోవడానికి అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. రాబోయే రోజుల్లో పరీక్షల నిర్వహణకు బోర్డు అన్ని రకాల ఏర్పాట్లు వేగంగా పూర్తి చేస్తోంది.



## అంతర్జాతీయ పులుల దినోత్సవం

**విశాల భారతి, గూడూరు:** గూడూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో విద్యార్థులకు పులుల యొక్క ప్రాముఖ్యత గురించి భారతదేశంలో రాష్ట్రం లో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ యొక్క సేవలనువాటి వల్ల ఉపయోగాల గురించి బుధవారం గూడూరు రేంజ్ ఆఫీస్ ప్రసాదరావు అవగాహన సదస్సు నిర్వహించి విద్యార్థులకు పులుల సంరక్ష వాటి వల్లఉపయోగాల గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించినా రేంజ్ ఆఫీసర్ ఈ యొక్క కార్యక్రమంలో డిప్యూటీ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ M R P రావు రేంజ్ ఆఫీసర్ రమేష్ బుచ్చిబాబు శ్రీనివాసులు పుష్పలత కృష్ణమూర్తి విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# జెన్ జీ.. మోదీ నయా ప్లాన్!

( మొదటిపేజీ తరువాయి )

కొద్ది గంటల్లోనే మిలియన్ల మంది ఫాలోవర్లు చేరడం అందరినీ ఆశ్చర్యపరిచింది. యువత డిమాండ్లను ప్రస్తావిస్తూనే వారిని ఒప్పించేలా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ఇన్‌స్టా వేదికగా మోదీ వివరించడం ప్రారంభించారు. భవిష్యత్తులో తీసుకొచ్చే చట్టాలు, పాలసీల గురించి కూడా జెన్ జీ భాషలో అర్థమయ్యేలా తెలియజేస్తున్నారు. కేబినెట్ భేటీలో కూడా ప్రధాని ఈ విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రతి మంత్రి తప్పనిసరిగా ఇన్‌స్టాగ్రామ్ ఉపయోగించాలని స్పష్టం చేశారు. దాదాపు దశాబ్ద కాలంగా ట్విట్టర్, వాట్సాప్, ఫేస్‌బుక్‌లను వాడిన బీజేపీ, ఇకపై తన ప్రధాన ప్రచార వేదికగా ఇన్‌స్టాగ్రామ్‌ను మార్చుకోవాలని స్పష్టమైన నిర్ణయానికి వచ్చింది. జంతర్ మంతర్ వద్ద నిరసనలు ఉధృతమైనప్పుడు పోలీసులు మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. ఇంటర్నెట్ లేకపోయినా బ్లూటూత్ కనెక్టివిటీ సహాయంతో సమాచారాన్ని మార్పిడి చేసుకుని విద్యార్థులు ఏకమయ్యారు. సోషల్ మీడియా నెట్‌వర్కింగ్ ద్వారా వేలాది మంది కొత్తగా ఆందోళనల్లో చేరడం అధికారులను విస్తుపోయేలా చేసింది. నిరసనకారులు ఏ ప్లాట్‌ఫామ్‌ను తమ శక్తిగా మార్చుకున్నారో, అదే వేదిక ద్వారా వారితో కనెక్ట్ అవ్వాలని ప్రభుత్వం డిసైడ్ అయింది. మంత్రులు సైతం సాంప్రదాయ పద్ధతులు పక్కనబెట్టి యువత ఆలోచనలకు తగినట్లుగా మారాలని మోదీ సూచించారు. ప్రభుత్వం సాధించిన విజయాలను, పథకాల అప్‌డేట్‌స్‌ను రొటీన్‌గా కాకుండా సరికొత్త తరహాలో అందించాలని కేబినెట్‌లో దిశానిర్దేశం చేశారు. యువతను ఆకట్టుకోవడానికి కేవలం సాధారణ ప్రకటనలు ఇస్తే సరిపోదని కేంద్రం గుర్తించింది. నేటి తరం ఎక్కువగా సమయం గడిపే మీమ్స్, రీల్స్, షార్ట్ వీడియోలు, విజువల్ ఇమేజెస్ రూపంలో సమాచారాన్ని సిద్ధం చేయాలని నిర్ణయించారు. మంత్రులకు ఆదేశాలు ఇవ్వడమే కాకుండా ప్రధాని స్వయంగా వీడియో మెసేజ్ ద్వారా ఉదాహరణగా నిలిచారు. డిజిటల్ కమ్యూనికేషన్ వేగంగా మారుతున్న సమయంలో కాలానుగుణంగా ప్రభుత్వ ప్రచారం కూడా మారాలని భావిస్తున్నారు. యూత్ ఆలోచన ధోరణికి తగ్గట్టుగా విజువల్ కంటెంట్ తయారు చేయడంపై ఇప్పుడు శ్రద్ధ పెడుతున్నారు. ప్రతి చిన్న విషయాన్ని ఎంటర్టైన్మెంట్ ప్లస్ ఇన్ఫర్మేషన్ కలగలిపి షార్ట్ వీడియోల రూపంలోకి మారుస్తున్నారు. కాక్రోచ్ జనతా పార్టీ సక్సెస్ వెనుక ఇన్‌స్టాగ్రామ్ ప్రచారం ప్రధాన బలంగా నిలిచింది. జంతర్ మంతర్ వద్ద జరిగిన పోరాటం వల్లనే ప్రభుత్వం ఒక మెట్టు దిగి విద్యార్థుల డిమాండ్లను నిశితంగా పరిశీలించాల్సి వచ్చింది. దేశంలోని ప్రతి మూల నుంచి యువతను ఒకే వేదికపైకి తెచ్చిన ఈ మాధ్యమాన్ని, వారి అసంతృప్తిని తగ్గించడానికి వాడాలని పార్టీ భావిస్తోంది. నీట్ లీకేజ్, మంత్రుల రాజీనామా డిమాండ్లతో నిరసనలు ఆగిపోవని నాయకులు గ్రహించారు. భవిష్యత్తులో కొత్త సమస్యలపై మళ్లీ యువత ఆందోళనలు చేపట్టే అవకాశం ఉంది. అందుకే ముందస్తుగా వారి ఆగ్రహాన్ని శాంతింపజేయడానికి, ప్రభుత్వ విధానాలను పారదర్శకంగా వివరించడానికి ఇన్‌స్టాను నిరంతరం వాడాలని భావిస్తున్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారం పూర్తిగా కొత్త పుంతలు తొక్కనుంది. గతంలో మాదిరిగా ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్ గ్రూపులపై మాత్రమే ఆధారపడకుండా ఇన్‌స్టాగ్రామ్‌నే ప్రధాన అస్త్రంగా మార్చుకోనున్నారు. యువతతో నేరుగా సంభాషించేందుకు, వారి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకునేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ఆందోళనలకు వేదికైన ఒక సోషల్ మీడియా యాప్‌నే, ఇప్పుడు వారిని ప్రసన్నం చేసుకోవడానికి పవర్ ఫుల్ వెపన్‌గా మార్చడం రాజకీయాల్లో సరికొత్త వ్యూహం. రాబోయే రోజుల్లో ప్రతి ప్రభుత్వ శాఖ నిర్ణయం ఇన్‌స్టా రీల్స్ రూపంలోనే జనాల్లోకి రానుంది. ఈ చేంజ్ ద్వారా జెన్ జీ ఓటర్లకు మరింత దగ్గరవ్వచ్చని ఆశిస్తున్నారు.



# అమిత్ షా ఆదేశాలతోనే కాల్పులు

**విశాల భారతి, న్యూఢిల్లీ:**

సీజేపీ ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులు, యువతపై కాల్పులు జరపాలని ఆదేశించింది కేంద్ర హోం మంత్రి అమిత్ షా అని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశంలోని విద్యావ్యవస్థను ఆర్ఎస్ఎస్ కంట్రోల్ చేస్తుందని విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీ, సీజేపీ ఆందోళనలో విద్యార్థులపై లాఠీఛార్జి వంటి అంశాలపై లోక్‌సభలో బుధవారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్, అమిత్ షాపై ఘాటు విమర్శలు చేశారు. "విద్యార్థులపై కాల్పులు జరపమని ఆదేశించింది కేంద్ర హోంమంత్రి అమిత్ షా. విద్యార్థుల శరీరంలోకి ఆయన పెల్లెట్స్ ప్రయోగించారు. భారతదేశ విద్యార్థులపై కాల్పులకు ఆదేశించారు. ఈ దళాలు హోంమంత్రి అమిత్ షా లేదా ప్రధాన మంత్రి ఆధ్వర్యంలోనే పని చేస్తాయి. దేశ విద్యా, పరీక్షల వ్యవస్థను ఆర్ఎస్ఎస్ ఆక్రమించింది. ఆర్ఎస్ఎస్ సభ్యులే విద్యావ్యవస్థలో కీలక స్థానాల్లో ఉన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినంత మాత్రాన పెద్దగా ఏమీ మారిపోదు. దానికి ఉదాహరణ కూడా ఆయనే. దేశంలోని మొత్తం విద్యావ్యవస్థను ఆర్ఎస్ఎస్ నడిపిస్తోంది. ప్రతి యూనివర్సిటీని ఆర్ఎస్ఎస్ సంబంధిత వైస్ ఛాన్స్‌లర్లే నడిపిస్తున్నారు" అంటూ రాహుల్ గాంధీ ఆరోపించారు. అయితే, రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, ఇతర ఎన్‌డీయే ఎంపీలు స్పందించారు.

**ఇది తీవ్రమైన విషయం..**
**రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం**

ఎలాంటి ఆధారం లేకుండా కేంద్ర హోంమంత్రిపై ఎలా ఆరోపణలు చేస్తారని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రశ్నించారు. అందుకు రాహుల్ క్షమాపణలు చెప్పాలని అంతవరకూ చర్చ జరగటానికి వీల్లేదన్నారు. "ఇది చాలా తీవ్రమైన విషయం. ఈ విషయాన్ని తేలికగా తీసుకోలేం. రాహుల్ గాంధీ ఎవరినైనా హత్య చేశారని చెప్పేయగలమా? ఎలాంటి ఆధారం లేకుండా అనగలమా? అసలు అలా ఎలా అంటారు? అలా కుదరదు. ఇక్కడ బాధ్యతాయుతంగా మాట్లాడాలి, సరైన ఆధారంతో చెప్పాలి. మీరు(రాహుల్) ఒక వ్యాఖ్య చేసేముందు ఏ ప్రాతిపదికన అన్నారో చెప్పాల్సి ఉంటుంది. మీరు క్షమాపణలు చెబితే అప్పుడు మేం ఆలోచిస్తాం, సభ ఇలా నడవడానికి వీల్లేదు. ఇది తీవ్రమైన విషయం. ఇలా జరగడానికి వీల్లేదు, రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలి. క్షమాపణలు చెప్పాలి. లేదా ఆ మాట ఎందుకు అన్నారో, ఎలా అన్నారో చెప్పాలి. మీరు ఆ మాట ఎలా అంటారు? క్షమాపణలు చెప్పండి. ఇది ఇలా సాగదు. దేశంలో ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిపై ఇలాంటి ఆరోపణలు చేయడాన్ని మేము ఎంతమాత్రం అంగీకరించలేము. అలా కుదరదు, మీరు కచ్చితంగా క్షమాపణలు చెప్పాల్సిందే. లేకపోతే ఇలా సభలో చర్చ జరగడానికి వీల్లేదు." అని కిరణ్ రిజిజు తేల్చి చెప్పారు.



**ఎప్పటికీ వారికి క్షమాపణ చెప్ప:**
**రాహుల్ గాంధీ**

లోక్‌సభలో మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వలేదని, తాను మాట్లాడేందుకు ప్రయత్నించిన ప్రతిసారి మైక్‌ను కట్ చేశారని రాహుల్ గాంధీ అన్నారు. 'విద్యార్థులపై దాడికి అమిత్ షా బాధ్యులని మాత్రమే చెప్పాను. మాట్లాడే అవకాశం ఇస్తే కదా క్షమాపణ చెప్పే అవకాశం వస్తుంది. అయినా.. ఎప్పటికీ భాజపా, ఆర్ఎస్ఎస్‌కు క్షమాపణ చెప్పను. దేశానికి ఉపయుక్తమైన అంశాలపై మాట్లాడడం విపక్ష నేతగా నా హక్కు. కేంద్రాన్ని ప్రశ్నిస్తే విద్యార్థులపై దారుణంగా దాడి చేశారు. పెల్లెట్ తగిలి ఓ యువకుడు కన్ను కోల్పోవాల్సి వచ్చింది. ముళ్ల లాఠీలతో మహిళలు, మైనర్లపై దాడులు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలతోనే ఢిల్లీ పోలీసులు దాడులకు పాల్పడ్డారు.

# తుంగతుర్తి ఇష్యూపై కాంగ్రెస్ సీరియస్



( మొదటిపేజీ తరువాయి )

రాజకీయ పరిణామాలపై పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను వెంటనే అందించాలని తెలంగాణ రాష్ట్ర నాయకత్వాన్ని హైకమాండ్ ఆదేశించింది. జిల్లాల వారీగా పార్టీలో జరుగుతున్న అంతర్గత కుమ్ములాటల వివరాలను సేకరించాలని సూచించారు. వివాదాలకు కారణమైన నాయకుల పేర్లను నివేదికలో స్పష్టంగా పొందుపరచాలని కోరింది. రాష్ట్ర నాయకులు తక్షణమే ఈ బాధ్యతను పూర్తి చేసి ఢిల్లీ పెద్దలకు అందజేయాల్సి ఉంటుంది. ఈ నివేదిక ఆధారంగానే తదుపరి క్రమశిక్షణ చర్యలు ఉంటాయని తెలుస్తోంది. ఉపేక్షించేది లేదని హైకమాండ్ గట్టి సంకేతాలు జారీ చేసింది. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలని స్పష్టం చేశారు. నాయకుల వ్యక్తిగత ఆధిపత్య పోరును కట్టడి చేసేందుకు అధిష్టానం ఈ పకడ్బందీ వ్యూహం అమలు చేస్తోంది . మరోవైపు రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న డిప్యూటీ స్పీకర్ ఎన్నిక అలాగే ఆ పదవికి సంబంధించిన ఇతర కీలక అంశాలపై కూడా అంతర్గతంగా తీవ్ర చర్చకొచ్చింది. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాలపై పెద్దలు దిశానిర్దేశం చేశారు. డిప్యూటీ స్పీకర్ పదవి ఎవరికి కేటాయించాలనే అంశంపై పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నట్లు సమాచారం. ఈ పదవి నియామకం ద్వారా ఎలాంటి వివాదాలు తలెత్తకుండా జాగ్రత్త పడాలని భావిస్తున్నారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. శాసనసభలో పార్టీ ఐక్యతను ప్రదర్శించేలా అడుగులు వేయాలని సూచించారు. కీలక పదవుల కేటాయింపులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిపుణుల సలహాలు తీసుకుంటున్నారు. ఈ అంశంపై కూడా త్వరలోనే స్పష్టమైన ప్రకటన వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది. పార్టీలో ఎవరూ కూడా తమ పరిధులను దాటి ప్రవర్తించవద్దని, లైన్ దాటి వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హైకమాండ్ తీవ్రంగా హెచ్చరించినట్టు తెలుస్తోంది. మీడియా ముందుకు వచ్చి ఇష్టానుసారంగా మాట్లాడే నాయకులపై ప్రత్యేక నిఘా పెట్టారు. పార్టీ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అంతర్గత వేదికలపై మాత్రమే తమ అభిప్రాయాలను వెల్లడించాలని సూచించారు. బహిరంగ వ్యాఖ్యలు పార్టీకి తీరని నష్టం కలిగిస్తాయని హితవు పలికారు. నాయకులందరూ సమైక్యంగా ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. వివాదాలకు స్వస్తి పలికి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. అధిష్టానం హెచ్చరికలతో రాష్ట్ర కాంగ్రెస్‌లో ఒక్కసారిగా ఉత్కంఠ వాతావరణం నెలకొంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇలాంటి అంతర్గత విబేధాలు తలెత్తడం పార్టీలో కలకలం రేపుతోంది. మంత్రులు అలాగే ఎమ్మెల్యేల మధ్య సమన్వయం లోపించడంపై హైకమాండ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీని సర్దిదిద్దే పనిలో పడ్డారు. చిన్న చిన్న సమస్యలు కూడా పెద్దవి కాకుండా ముందస్తుగా నివారించాలని చూస్తున్నారు. అధిష్టానం జోక్యంతోనైనా తెలంగాణ కాంగ్రెస్‌లో కుమ్ములాటలు తగ్గుతాయని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. నేతలంతా వివాదాలను పక్కన పెట్టి కలిసికట్టుగా పనిచేయాలని కోరుతున్నారు. లేనిపక్షంలో పార్టీకి భవిష్యత్తులో తీవ్ర నష్టం వాటిల్లుతుందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఢిల్లీ పెద్దల తాజా జోక్యం ఎలాంటి మార్పులకు శ్రీకారం చుడుతుందో వేచి చూడాలి.

## గోదావరిఖని లో పలు ఆహార వ్యాపార సంస్థలపై ప్రత్యేక తనిఖీ నిర్వహించిన. ఫుడ్ సేఫ్టీ అధికారులు



**విశాల భారతి గోదావరిఖని**

బుధవారం గోదావరిఖని పట్టణంలోని పలు ఆహార వ్యాపార సంస్థలపై ప్రత్యేక తనిఖీ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ తనిఖీలు మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబొరేటరీ సహకారంతో చేపట్టబడినవి. గోదావరిఖని బస్ స్టాండ్ పరిసర ప్రాంతాలలోని పలు ఆహార వ్యాపార సంస్థలను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు, మార్కండేయ కాలనీ పరిసర ప్రాంతాలలోని రెస్టారెంట్లలో కూడా తనిఖీలు నిర్వహించబడినవి.తనిఖీల సందర్భంగా క్రింది ఆహార భద్రతా నిబంధనల ఉల్లంఘనలు గుర్తించరు. నాని మండి ఫ్యామిలీ రెస్టారెంట్ లో ఆహార పదార్థాల తయారీలో నిషేధిత ఫుడ్ కలర్స్ వినియోగిస్తున్నట్లు గుర్తించి.ఫుడ్ కలర్స్ ఉపయోగించి తయారు చేసిన సుమారు 5 కిలోల చికెన్‌ను స్వాధీనం చేసుకొని అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగినది. అదేవిధంగా, టోటల్ పోలార్ కాంపౌండ్స్ మీటర్ ద్వారా పరీక్షించగా వంటనూనెను పునర్వినియోగం చేస్తున్నట్లు నిర్ధారణ కావడంతో సుమారు 3 లీటర్ల వంటనూనెను కూడా ధ్వంసం చేయడం జరిగినది. కాశ్మీర్ స్వీట్స్ అండ్ స్నాక్స్ దుకాణంలో పరిశుభ్రత లోపాలు అధికంగా ఉన్నట్లు గుర్తించబడినది. జిలేబీ మరియు జాంగ్రీ వంటి మిఠాయిలలో మృత ఈగలు కనిపించగా, బంగాళాదుంప చిప్స్ పాతబడిన (స్టేల్) స్థితిలో ఉన్నట్లు గుర్తించబడినది. దీంతో సుమారు 7 కిలోల మిఠాయిలు మరియు 1 కిలో బంగాళాదుంప చిప్స్‌ను స్వాధీనం చేసుకొని అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగినది. జైకా మండి రెస్టారెంట్ లో మండి రైస్ తయారీలో ఫుడ్ కలర్స్ వినియోగిస్తున్నట్లు గుర్తించి . అదేవిధంగా, పచ్చి గుడ్లతో తయారు చేసిన మయోనైస్ నిల్వ ఉంచినట్లు గుర్తించబడినది. ఈ మేరకు సుమారు 8 కిలోల మండి రైస్ మరియు 2 కిలోల మయోనైస్‌ను స్వాధీనం చేసుకొని అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగినది.పైన పేర్కొన్న ఆహార వ్యాపార సంస్థలకు సంబంధిత నిబంధనల మేరకు నోటీసులు జారీ చేయబడినవి. అలాగే, ఫుడ్ కలర్స్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, సురక్షితమైన వంటనూనె వినియోగం, మయోనైస్‌ను పరిశుభ్రమైన మరియు సురక్షిత పద్ధతుల్లో తయారు చేయుట తదితర అంశాలపై ఆహార వ్యాపార సంస్థల నిర్వాహకులకు అవగాహన కల్పించరు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగించబడతాయని మరియు ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా వి. అంకిత్ రెడ్డి ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ తెలియజేయడమైనది.

## సింగరేణి అనుబంధ సంస్థ ఆప్మెల్‌లో 'సోలార్' వెలుగు వర్చువల్‌గా ప్రారంభించిన

# సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి

**విశాల భారతి హైదరాబాద్**

విజయవాడలో ఉన్న సింగరేణి అనుబంధ సంస్థ అయిన ఆప్మెల్ (ఆంధ్రప్రదేశ్ హెవీ మిషనరీ అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్) స్వర్ణోత్సవాల సందర్భంగా ప్లాంట్ లో ఏర్పాటు చేసిన 300 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ ను సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి బుధవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వర్చువల్ గా ప్రారంభించారు. అలాగే మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ప్లాంటులో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్లు, ఆర్ సి రోడ్లను కూడా ఆయన ప్రారంభించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్ర మార్క మార్గనిర్దేశంలో సింగరేణితోపాటు అనుబంధ సంస్థ అయిన ఆప్మెల్ ను బహుముఖంగా విస్తరించే ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. 50 ఏళ్ల ఆప్మెల్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.63.13 కోట్ల టర్నోవర్, రికార్డు స్థాయిలో రూ.23.33 కోట్ల నికర లాభాలను ఆర్జించడంపై ఉద్యోగులకు అభినం దనలు తెలిపారు. గత ఏడాది రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆప్మెల్‌ను సందర్శించిన సమయంలో




ఇచ్చిన దిశానిర్దేశం, స్ఫూర్తితో సాధించిన విజయంగా అభివర్ణించారు. అలాగే ప్లాంట్‌ను సందర్శించిన సమయంలో ప్లాంట్ లో సౌకర్యాల మెరుగుదలకు హామీ ఇచ్చారని ,ఆయన ఆదేశాల పైన ప్లాంట్ ఆవర ణలో సిసి, ఆర్సిసి రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. సెప్టెంబరు 1, 1976లో ప్రారంభమైన ఆప్మెల్ సంస్థ ఈ ఏడాది స్వర్ణోత్సవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన నేపథ్యంలో ప్రస్తుతం ప్లాంటులో తయారు చేస్తున్న యంత్ర పరికరాలు, విడిభాగాలతో పాటు రానున్న రోజుల్లో వివిధ పరిశ్రమల ఆధునిక అవసరాలను పరిగణనలోనికి తీసుకొని వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టాలన్నారు. ఆప్మెల్ అభివృద్ధికి, ముఖ్యంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చుకోవడా నికి, తద్వారా మరింత ఉన్నత స్థాయికి ఎదగడానికి సింగరేణి సంస్థ ఎప్పుడు సహకరిస్తూనే ఉంటుంద న్నారు.సోలార్ ప్లాంట్ ఏర్పాటుతో విద్యుత్ ఖర్చులలో భారీ ఆదా ఆప్మెల్ ప్లాంటు విద్యుత్ మరియు కాలనీ అవసరాలు కలిపి ప్రతీ ఏడాది 60 లక్షల రూపాయలు విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నారు. ప్రస్తుతం రూ.1.24 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ సోలార్ ప్లాంట్ తో ఏడాదికి 24 లక్షల రూపాయలు ఆదా అవుతుంది. ఐదేళ్లలో పెట్టుబడి మొత్తాన్ని రాబట్టుకోవచ్చు. అలాగే పర్యావరణ హిత చర్యలకు ప్రోత్సాహం అందించిన ట్లు అవుతుంది.ఆప్మెల్ ఛైర్మన్ ఎన్‌వికె శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో సంస్థ అభివృద్ధికి చే పట్టబోయే ప్రణాళికలను వివరించారు. సింగరేణి, కోల్ ఇండియా, ఎన్ఎండీసీ సంస్థల నుంచి లభించిన ఆర్డర్లను సకాలంలో పూర్తి చేశామని వెల్లడించారు.కా ర్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, ఎం.తిరుమలరా వు, ఈడీ(కోల్ మూవ్‌మెంట్) బి.వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పా ల్గొన్నారు. విజయవాడ ఆప్మెల్ నుంచి ఎండి ఎర్రన్న ఇంకా ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## భీముని పాద జలపాతం వద్ద అవగాహన కల్పించిన గూడూరు సిఐ వినయ్ కుమార్ ఎస్సై గిరిధర్ రెడ్డి



**విశాల భారతి గూడూరు :** గూడూరు మండల పరిధిలోని సస్యశ్యామలమైన కొండల మధ్య పచ్చని చెట్లు ప్రకృతి సొగసులతో ఆ జల దారలు జాలు భీముని పాదం వాటర్ ఫాల్స్ ఆ ప్రకృతి వైపరీత్యాన్ని వీక్షించడా నికి వస్తున్నటువంటి యాత్రికులకు యువకులకు ఎలాంటి ప్రమాదకరమైన సమస్యలకు మారకద్రవ్యాలు మందు మాంసం సేవించకుండా తోటి యాత్రికలను యువత ఇబ్బంది కలిగించవద్దని గూడూర్ పోలీస్ వారు అక్కడ ఉన్న యువతకు అవగాహన కల్పించి చుట్టుపక్కల నుండి వచ్చే యాత్రికులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఇక్కడ ఎలాంటి చెడు కార్యకలాపాలు జరగకూడదని ముందస్తు హెచ్చరికలు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గూడూరు సీఐ వినయ్ కుమార్ ఎస్సై గిరిధర్ రెడ్డి కానిస్టేబుల్ సిబ్బంది ఉన్నారు

## రామగుండం పాత బజారులో వర్ష ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించిన. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**విశాల భారతి రామగుండం :** రామగుండం లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రామగుండం పాత బజారు ప్రాంతంలో నీటి నిల్వలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బం దులను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తె



లుసుకున్నారు. వర్షాల కారణంగా ఎక్కడా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నీటి నిల్వలను వెంటనే తొలగించి, డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.అలాగే వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజల సమస్యల పరి ష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు.

## గురుపూర్ణిమ సందర్భంగా గురువులకు ఘన సన్మానం



**మరిపెడ విశాల భారతి;** గురు పూర్ణిమ పవిత్ర దినోత్సవాన్ని పుర స్కరించుకొని శ్రీ షిర్డీ సాయిబాబా దేవస్థానం, మరిపెడ బంగ్లా ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో గురువు లకు ఘన సన్మానం నిర్వహించారు .ఈ సందర్భంగా మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు, ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్ మరియు నందిగామ జనార్ధనాచారిలను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మా నించారు.కార్యక్రమంలో గురువు యొక్క విశిష్టతను, సమాజ నిర్మాణంలో గురువులు అందిస్తున్న సేవలను స్మరించుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, గు రువులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో గొప్ప సంప్రదాయమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వెంపటి లక్ష్మీనారాయణ, ఆలయ వ్యవస్థాపకులు అప్పాల వీర రాఘవులు, సభ్యులు ఉల్లి శ్రీనివాస్, వెంపటి రమేష్, బోనగిరి సత్యనారాయణ, గర్రెపల్లి జానకిరాములు, బోనగిరి సురేష్, మాద్గుల బాలాజీ, వెంపటి సోమయ్య, కటకం కనకశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమం ప్రారంభం

**హరిత గ్రామంగా తీర్చిదిద్దడమే మన లక్ష్యం : సుర్వి మల్లేష్ గౌడ్ సర్పంచ్**

**చౌటుప్పల్ విశాల భారతి :** మం డలంలోని బిజి రాంజీ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామ నర్సరీలో పెంచిన వివిధ రకాల పూల, పండ్ల మొక్కలను ప్రతి ఇంటికీ అందజేసే కా ర్యక్రమానికి అంకిరెడ్డిగూడెం గ్రామపం చాయతీ శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్ర



మాన్ని గ్రామ సర్పంచ్, సర్పంచ్ల ఫోరం చౌటుప్పల్ మండల అధ్యక్షులు సుర్వి మల్లేష్‌గౌడ్ ప్రారంభించారు. గ్రామ నర్సరీలో సుమారు 10 రకాల మొక్కలను సిద్ధం చేసి, ప్రతి ఇంటికి 6 చొప్పున పూల మొక్కలతో పాటు పండ్ల మొక్కలు పంపిణి చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ.. "ప్రతి ఇంటి ముందు మొక్క నాటి, మన గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిద్దడమే మన లక్ష్యం. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమం గ్రామంలో పచ్చదనం పెంచుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వలందాస్ మహేష్‌గౌడ్, వార్డు సభ్యులు బత్తుల అనుష మహేష్‌గౌడ్, పాలెం వెంకటేశం గౌడ్, ముద్దం లింగస్వామి గౌడ్, దొడ్ల అండాలు శేట్టయ్య గౌడ్, దండుగల వెంకటేశం, బొమ్మని శ్రావణి స్వామి గౌడ్, రాపోలు రేణుక మల్లేశం, గ్రామపంచాయతీ కార్యదర్శి గంగాపురం పాండు గౌడ్, ముద్దం మంజుల, పెండెం లక్ష్మి, గంగిరెడ్డి రజిత, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రాపోల్ యాదయ్య, రమణారెడ్డి, బిక్షం రెడ్డి తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షం



- **రైతులలో వెల్లివిరుస్తున్న హర్షం**
- **జిల్లాలో సరాసరి నమోదైన వర్షపాతం 79.69 మిల్లీ మీటర్లు**
- **జలకళ ను సంతరించుకున్న చెరువులు, వాగులు**

**నిజామాబాద్ జిల్లా విశాల భారతి**

ఈ యేడు వానకాలం సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ భారీ వర్షాలు కురవకపో వడంతో జిల్లాలో వరి పంట సాగు చేసిన రైతులు నిన్నటివరకు తీవ్ర ఆందోళనకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ఎల్ నినో ప్రభావంతోనే వర్షాలు కురవ డంలేదనే ఆందోళన రైతుల మదిలో మెసులుతున్న నేపథ్యంలో మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం తెల్లవారుజామున వరకు జిల్లా అంతటా భారీ వర్షం కురిసింది. దీంతో ముఖ్యంగా వరి పంట సాగు చేసిన రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసిన ట్టయింది. నాన్ కమాండ్ ఏరియాలో సాగు చేసిన వరి పంట పొలాలకు నీరు అందక ఎండిపోయే పరిస్థితిని రైతులు చవిచూడాల్సి వచ్చింది. ఇటీవల అప్పుడప్పుడు కురిసిన వర్షంతో పంటపొలాలకు కాస్త ఊరట నిచ్చినట్లయింది. ఇది ఇలా ఉండగా తాజాగా బుధవారం జిల్లా వ్యాప్తంగా సరాసరి 79.69 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదయింది. ఈ భారీ వర్షం జిల్లాలోని నలుమూలల ఉన్న రైతులలో పండించిన పంటలకు భరోసాను ఇవ్వడంతో పాటు ఆయా ప్రాంతాల్లో వరి నాట్లు ముమ్మరంగా వేసే అవకాశం ఏర్పడినట్లయింది. కురిసిన వర్షంతో జి ల్లాలోని చెరువులు, కుంటలు, వాగులు కాస్త జలకళ ను సంతరించుకోవడంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 3 లక్షల 31 వేల 678 ఎకరాల్లో రైతులు వరి పంటను సాగుచేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు వె ల్లడించిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఎల్ నినో ప్రభావంతో వర్షాభావం పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని ప్రభుత్వం ఆదేశమేరకు వ్యవ సాయ శాఖ అధికారులు రైతులతో సమావేశాలు నిర్వహిస్తూ ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచిస్తున్నారు. అయినప్పటికీ కూడా రైతులు వరి పంట పండించడానికి ఎక్కువ ఆసక్తి కనబరుస్తుండడం గమనార్హం.

**తాజాగా కురిసిన వర్షం మండలాల వారిగా ఇలా ఉన్నది.**

జిల్లాలో అత్యధికంగా మెండోర మండలంలో 115.6 మిల్లీ మీటర్లు వర్షం కురిసింది. అదేవిధంగా మోపాల్ మండలంలో 112.4 ఎం ఎం, నవీపేట మండలంలో 112 ఎం ఎం, మోస్రా మండలంలో 109, డిచ్ పల్లి లో 106.6, నిజామాబాద్ రూరల్ మండలం లో 100.6, ధర్పల్లి లో 98.6, నిజామా బాద్ నార్త్ మండలంలో 92.8, ఎర్గట్ల లో 91.8, బోధన లో 88.4, ఇందల్వాయి లో 86.6, ముప్కల్ లో 86.4, మాక్లూరు లో 86.2, ఏడపల్లి లో 86, రెంజల్ లో 81.6, కమ్మర్పల్లి లో 76.2, చందూర్ లో 73.6, సిరికొండలో 72, ఆర్మూరు లో 64.6, వేల్పూరు లో 64.2, రుద్రుర్ లో 63.2, మోర్తాడ్ లో 62.2, బాల్కొండ లో 59.8, జక్రంపల్లి 52, వర్నిలో 51, భీమ్గల్ లో 48.8, నందిపేట లో 48.4, కోటగిరి మండలంలో 40.8 మిల్లీ మీటర్ల వర్షం కురిసినట్లు సంబధిత అధికారులు వెల్లడించారు.

## జాతీయ స్థాయి అంతరిక్ష కార్యశాలకు రాంపూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని పి. శ్రీహిత ఎంపిక

- **విద్యార్థిని ప్రతిభను అభినందించిన ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి**
- **ప్రభుత్వ పాఠశాలలో చదివి జాతీయ స్థాయిలో రాణించడం గర్వకారణం**
- **ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందుతుందనడానికి ఇదే నిదర్శనమని ఎమ్మెల్యే స్పష్టీకరణ**
- **విద్యార్థిని సత్కరించి అభినందించిన ఎమ్మెల్యే.**

**నిజామాబాద్ జిల్లా విశాల భారతి**

డిచ్‌పల్లి మండలం రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని పి. శ్రీహిత జాతీయ స్థాయి అంతరిక్ష కార్యశాలకు ఎంపిక కావడం నిజామాబాద్ జిల్లాకే గర్వకారణమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకు ని జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం అభినందనీ యమని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య అందుతోందనడానికి శ్రీహిత ఎంపిక నిదర్శనమని ఆయన అన్నారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సదరు విద్యార్థిని ఎమ్మెల్యే శాలువతో సత్కరించి అభినందించారు. విద్యార్థిని ప్రోత్సహించిన స్థానిక ప్రధానోపాధ్యాయురాలు గంగా సావిత్రి, ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ఖత్రీల ను సైతం ఎమ్మెల్యే అభినందించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2026 ఆగస్టులో నిర్వహించనున్న ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి అంతరిక్ష కార్యశాలలో తెలంగాణ రాష్ట్రానికి ప్రా తినిధ్యం వహించేందుకు శ్రీహిత ఎంపిక కావడం రాష్ట్రానికే గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇటీవల రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో పదో తరగతి విజయవంతంగా పూర్తి చేసిన శ్రీహితకు సైన్స్, టెక్నాలజీ అంశాలపై ప్రత్యేక ఆసక్తి



ఉండటంతో పాటు సహపాఠ్య కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటూ ప్రతిభ కనబరుస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని పి. శ్రీహిత తో పాటు ఆమెను ప్రోత్సహించిన రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగా సావిత్రి, మార్గదర్శక ఉపాధ్యాయులు శ్రీనివా స్ ఖత్రీలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహిం చి జిల్లా, రాష్ట్రానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కాగా ప్రపంచవ్యాప్తంగా బాలికల ను అంతరిక్ష విజ్ఞాన రంగంలో సాధికారులుగా తీ ర్చిదిద్దే లక్ష్యంతో శక్తిశాట్ మిషన్ పనిచేస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా 108 దేశాలకు చెందిన 12 వేల మంది బాలికలను భాగస్వాములను చేయడంతో పాటు, ప్రతి దేశం నుంచి 108 మంది ప్రతిభావం తులైన విద్యార్థినులకు తమ ప్రతిభను చాటుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. అంతరిక్ష విజ్ఞానం, ఖగోళ శాస్త్రం, ఉపగ్రహ సాంకేతికతతో పాటు అంతరిక్ష రంగంలో జరుగుతున్న ఆధునిక పరిణామాలపై వి ద్యార్థినులకు అవగాహన కల్పించే లక్ష్యంతో స్పేస్ కిడ్జ్ ఇండియా మరియు ఇస్రో భాగస్వామ్యంతో నిర్వ హిస్తున్న ఈ జాతీయ స్థాయి కార్యశాలకు విద్యార్థిని ఎంపిక కావడం పట్ల జిల్లా వాసులు ప్రశంసించా రు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పొలసాని శ్రీనివాస్, PACS చైర్మన్ రాంచందర్ గౌడ్ ఉన్నారు.

## గూడూరు ప్రభుత్వ కళాశాలలో వసతి గృహం ఏర్పాటు చేయాలి




- **చేయకపోతే మానుకోట ఎమ్మెల్యే మురళి నాయక్ క్యాంప్ ఆఫీసు ముట్టడిస్తాం — బానోత్ దేవేందర్**

**విశాల భారతి, గూడూరు :** గుడూరు మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాల వసతిగృహం (హాస్టల్) వెంటనే ఏర్పాటు చేయాలని డీఎస్ఎ ఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఆందోళనను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ, విద్యార్థులు తమ డిమాండ్లపై వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ మాట్లాడుతూ పెద్దగుడూరు ప్రాంత విద్యార్థులు హాస్టల్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నార ని అన్నారు. పేద, గ్రామీణ విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించాలంటే ప్రభుత్వం తక్షణమే కళాశాల వసతిగృహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి హాస్టల్ ఏర్పాటు చే యకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని, విద్యార్థుల హక్కుల కోసం డీఎస్ఎఫ్ఐ రాజీ లేకుండా పోరాటం కొనసాగిస్తుందని బానోత్ దేవేందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమం డీఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు చింటూ, మండల కార్యదర్శి చరణ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ ఆందోళనలో విద్యార్థులు, డీఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...... ఈ కార్యక్రమంలో భరత్ ,ప్రకాష్, మోహన్, వినయ్, సంజయ్, అజయ్, అఖిల్, నవీన్, గణేష్, తిరుపతి, బాలాజీ, అశోక్, అన్వేష్, శ్రీకాంత్, సాగర్, పాల్గొన్నారు

## మహబూబాబాద్ జిల్లాలో పోలీస్ శాఖ కల్పించిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

**విశాల భారతి, గూడూరు:** ఉచిత పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ కోచింగ్ ప్రవేశ పరీక్షకు హాజరుకావాలని అభ్యర్థులకు జిల్లా పోలీసుల విజ్ఞప్తి మహబూబాబాద్ జిల్లా నిరుద్యోగ యువతకు పోలీస్ కానిస్టేబుల్, సబ్ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) ఉద్యోగాలకు ఉచిత శిక్షణ అందించేందుకు నిర్వహిస్తున్న ప్రవేశ (స్క్రీనింగ్) పరీక్ష ఆగస్టు 2, 2026 (ఆదివారం) ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వ హించబడుతుంది. ఈ ప్రవేశ పరీక్షను మహబూబాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ మరియు మహర్షి స్కూల్, కేసముద్రం రోడ్ పరీక్షా కేంద్రాలలో నిర్వహించనున్నారు. ఇప్పటికే తమ పేర్లు నమోదు చేసుకున్న అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరుకొని పరీక్షకు హాజరుకావా లని జిల్లా ఎస్పీ డా. శబరీష్ సూచించారు. రవాణా సౌకర్యం అవసరమైన అభ్యర్థులు తమ సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చు. అవసరాన్ని బట్టి సంబంధిత పోలీస్ స్టేషన్ల నుండి పరీక్షా కేంద్రాలకు వాహనాల ఏర్పాటు చేయబడుతుంది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఈ ఉచిత కోచింగ్ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకొని పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, భవిష్యత్తులో పోలీస్ శాఖలో ఉద్యోగాలు సాధించాలని జిల్లా పోలీసులు ఆకాంక్షిస్తూ, పరీక్షకు హాజరయ్యే ప్రతి అభ్యర్థికి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## బంచరాయితండ ప్రాథమిక పాఠశాల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- **ఈస్ట్ గోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన యువకుడు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు**
- **తృటిలో తప్పిన పెను ప్రమాదం.. తెల్లవారుజామున జరిగిన విషాద ఘటన**

**మహబూబాబాద్ జిల్లా కురవి :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ ప్రాథమిక పాఠశాల సమీపంలోని బంగారిగూడెం క్రాస్ రోడ్ వద్ద బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఈస్ట్ గోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి.



**వివరాల్లోకి వెళితే..**

బయ్యారం వైపు నుండి మహబూబాబాద్ వైపు వెళ్తున్న టీఎస్ 08యూజీ4586 నంబరు గల కోళ్ల బొలెరో వాహనం రాంగ్ రూట్‌లో వచ్చి, మహబూబాబాద్ నుండి బయ్యారం వైపు వెళ్తున్న ఏపీ39ఈజే6751 నంబరు గల ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఈస్ట్ గోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన మల్లిడి సాయినాథ్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. అతనితో పాటు ప్రయాణిస్తున్న ఈస్ట్ గోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన గంజి శివకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో అతని కుడికాలు పూర్తిగా విరిగిపోయింది. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన శివను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం బుధవారం తెల్లవారుజామున సుమారు ఉదయం 5:40 గంటలకు చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## భారీ వర్షా ల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**వాజేడు, విశాల భారతి:** ములుగు జిల్లా వాజేడు మండలం పరిధిలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగి ఉప్పొంగి ప్రవహిస్తున్న నేప థ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మత్స్యకారులు గోదావరి నది వాగుల వెంబడి వేటకు వెళ్లరాదు మరియు పశువుల కాపరులు భారీ వర్షా లకు దట్టమైన అడవి ప్రాంతానికి వెళ్ళవద్దని పేరూరు పోలీస్ స్టేషన్ పరిధి గ్రామపంచాయతీ ప్రజలు భారీ వర్షాలకు ఎటువంటి ఇబ్బంది కలిగిన వెంటనే అత్యవసర సేవ 100 నెంబర్ కు డయల్ చేయాలని పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాదు తెలియజేశారు.

## మాణిక్ బండారు గ్రామంలో "SIR" సర్ ప్రక్రియ"100% పూర్తి సందర్భంగా సందర్శించిన ఆకుల లలిత

**నిజామాబాద్ జిల్లా విశాల భారతి:** మాక్లూర్ మండల్ మాణిక్ బండారు గ్రామంలో ""SIR" సర్ ప్రక్రియ""100"% శాతం పూర్తి చేసిన సందర్భంగా అర్బన్ మరియు రూరల్ ఇన్చార్జ్ అయినటువంటి కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ఆకుల లలిత ఆధ్వర్యంలో మాక్లూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దయాకర్



రావు,,, పంచాయతీరాజ్ అభియాన్ జిల్లా అధ్యక్షులు గంగాధర్ గౌడ్,,, మరియు మాజీ సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,,. మాక్లూర్ సొసైటీ చైర్మన్ బుర్రల అశోక్..మాణిక్ బండారు గ్రామ శాఖ అధ్యక్షులు టి.ఎన్. రెడ్డి,, వీరి సమక్షంలో,, BLA"" జి స్వామి,, ఈ శ్రీనివాస్ గౌడ్,, బి రవీందర్,, ఎండి మోసిన్ " వీరిని మాజీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆకుల లలిత శాలువాలతో సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాక్లూర్ మండల సీనియర్ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి



**సికింద్రాబాద్, విశాల భారతి :** గురుపౌర్ణమి సందర్భంగా సీతాఫల్ మండి దత్తాత్రేయ ఆల యములో ప్రత్యక పూజలు నిర్వ హించారు.బాబా అశీస్సులు తీ సుకున్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి , అంబాల రాజేశ్వర్ రావు, క్రాంతి గిరి,బాలాజీ ,వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిమందిరంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు పూజల్లో పాల్గొన్న: ఎమ్మెల్యే పద్మావతి



**కోదాడ, విశాలభారతి:** కోదాడ మండలంలోని నల్లబండగూడెం గ్రామం రామాపురం క్రాస్ రోడ్డులో వెలిసిన షిర్డీ సాయిబాబా మందిరంలో బుధవారం గురుపౌర్ణమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆలయం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో ఉండడంతో, ఉదయం నుంచే ఇరు రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా భక్తుల కోలాహలంతో కిటకిటలాడింది. ఈ వేడుకల్లో కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి ముఖ్య అతిథిగా హాజరై, సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దాతల సహకారంతో భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గురుపౌర్ణమిని పురస్కరించుకుని ఆలయ కమిటీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు, లక్ష్మీనారాయణరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ బాబు, వైస్ చైర్మన్ మల్లేశ్వరి, సామినేని ప్రమీల, మండల పార్టీ అధ్యక్షుడు శరభేశ్వరరావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొత్త గురవయ్య, ఆలయ అర్చకులు సాయిశర్మ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**



**విశాల భారతి గోదావరిఖని :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ వర్షాలతో నాలాల ప్రవహించే నీరు రోడ్డుపై రావడంతో ఆ ప్రాంతాలను పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్, మేయర్ మహంకాళి స్వామి, గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తో మల్కాపూర్, మెడికల్ కళాశాల, 5 ఇంక్లైన్, తదితర ప్రాంతలలో కలిసి వరదను పరిశీలించి జిల్లాలో భారీ వర్షాలతో వరద ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం అయితే తప్ప బయటకు రావద్దని, అదేవిదంగా అధికారులకు అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, భారీ వర్షాలు కురుస్తుందున వల్ల ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, చెరువులు నదుల వద్ద వరద ప్రవాహం అధికంగా ఉందని, వాటి వద్దకి ఎవరు వెళ్లవద్దన్నారు. గోదావరి, మానేరు నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, వాగులు, ప్రాజెక్టుల వద్దకు ప్రజలు, యువత వెళ్లకూడదన్నారు. వర్షం నీటి వల్ల రోడ్డుపై వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున, పరిమిత వేగంతో వాహనాలు నడపాలని సూచించారు. పిల్లలు, యువకులు చెరువులు నది దగ్గరకు సెల్ఫీలు తీసుకోవడానికి, ఈత కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు సేవలందచడానికి జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని, ఎటువంటి సహాయం కావాలన్నా Dail 100 కి లేదా స్థానిక పోలీస్ అధికారులకి ఫోన్ చేయాలని డీసీపీ సూచించారు.

## తరగతి గదిలోనే విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణం



**కోదాడ, (విశాలభారతి):** విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మించబడుతుందని గుడిబండ గ్రామ సర్పంచి మందుల నాగయ్య అన్నారు. మండల పరిధిలోని గుడిబండ ఎంపీపీఎస్ (హెచ్‌డబ్ల్యూ), పాత గుడిబండ పాఠశాలల్లో బాలసభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచి నాగయ్య మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, పిల్లలు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సభలో బాలల హక్కులు, విద్య, పరిశుభ్రత, నైతిక విలువలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు చంద్రకళ, కార్యదర్శి అవినాష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జయసింహా రెడ్డి, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలపై పోలీసుల అప్రమత్తత వరద ప్రభావిత ప్రాంతాల్లో పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన

**విశాల భారతి గోదావరిఖని :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆర్ఎఫ్‌సీఎల్ ప్రాంతంలోని వరద నీరు డ్రైనేజీ కాలువల ద్వారా వీర్లపల్లి గ్రామంలోకి చేరడంతో ఆ ప్రాంతాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పరిశీలనలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్, భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహం అధికంగా ఉన్నందున ప్రజలతో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇండ్లలోకి వరద నీరు చేరే ప్రమాదం ఉన్నట్లయితే వెంటనే బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల రక్షణ కోసం పోలీసులు 24×7 అప్రమత్తంగా ఉండి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు, చెరువులు, నదుల్లో వరద ప్రవాహం ఉద్ధృతంగా ఉన్నందున వాటి వద్దకు ఎవరూ వెళ్లరాదని సూచించారు. గోదావరి, మానేరు నదుల పరివాహక ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, వాగులు, ప్రాజెక్టుల వద్దకు ప్రజలు, మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. వర్షపు నీటి కారణంగా రహదారులపై వాహనాలు అదుపు తప్పే ప్రమాదం ఉన్నందున వాహనదారులు పరిమిత వేగంతో, అత్యంత జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. పిల్లలు, యువకులు చెరువులు, నదుల వద్దకు సెల్ఫీలు దిగడానికి లేదా ఈత కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు సేవలందించేందుకు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎలాంటి అత్యవసర సహాయం అవసరమైనా వెంటనే డయల్ 100కు కాల్ చేయాలని లేదా సమీపంలోని స్థానిక పోలీసు అధికారులను సంప్రదించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు.

## శ్రీరామ సాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం నీటి నిలువ



**నిజామాబాద్ జిల్లా విశాల భారతి:** మెండోరా : ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1091అడుగులు 80.501 టీఎంసీల ఉండగా బుధవారం సాయంత్రం వరకు 1065.30 అడుగులు 16.405 టీఎంసీలుగా ఉందని ప్రాజెక్టు ఏ.ఈ.ఈ రవి తెలిపారు. ప్రాజెక్టు నుండి ప్రధాన కాలువ కాకతీయ కాలువ కి 300 క్యూసెక్కులు, మంచి నీటి అవసరాలకు 231 క్యూసెక్కులు ,ఆవిరి రూపంలో 220 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నామన్నారు. మొత్తం కలిపి 751 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు నుండి ఔట్ ఫ్లో ఉందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్టు నీటిమట్టం 1075 అడుగులు 32.897 టీఎంసీలుగా ఉందని తెలిపారు. ప్రాజెక్టులోకి ఒకటి జూన్ నుండి ఇప్పటివరకు 4.371 టీఎంసీల నీరు వచ్చి చేరిందని. ఒకటి జూన్ నుండి ఇప్పటివరకు 4.222 టీఎంసీల నీరు విడుదల చేశామని అధికారులు అన్నారు.

# మాదిగ రైతుల భూములపై మళ్లీ ఉక్కుపాదం..!

- **దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూములను ఖాళీ చేయించాలని ఒత్తిడి**
- **ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని నిరుపేద రైతులకు న్యాయం చేయాలని టీయూఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగె విష్ణువర్ధన్ డిమాండ్**

**అబ్దుల్లాపూర్ మెట్,విశాల భారతి :**





దశాబ్దాలుగా సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న నిరుపేద మాదిగ రైతుల భూములను రక్షించి వారికి న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్‌రిజిస్టర్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగె విష్ణువర్ధన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలకు నిరుపేద రైతులను బలిపశువులుగా మార్చడం తగదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ హయాంలో 37 మంది నిరుపేద మాదిగ రైతులకు ఒక్కొక్కరికి ఒక ఎకరం చొప్పున భూమిని కేటాయించారని తెలిపారు. అప్పటి నుంచి ఆ రైతు కుటుంబాలు ఆ భూములపైనే ఆధారపడి వర్షాధార పంటలు సాగు చేస్తూ, కొందరు బోర్లు ఏర్పాటు చేసుకుని వ్యవసాయం ద్వారా కుటుంబాలను పోషించుకుంటున్నారని వివరించారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు ఎనిమిది ఎకరాల భూమిలో అక్రమంగా లేఅవుట్లు ఏర్పాటు చేసి, అప్పటి ఎమ్మార్వో, ఆర్ఐ, వీఆర్వోలు, అధికార పార్టీ పెద్దల అండదండలతో 100 గజాలకు రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు వసూలు చేస్తూ ఇంటి నిర్మాణ అనుమతులు జారీ చేశారని ఆరోపించారు. ప్రభుత్వ యంత్రాంగం సహకారంతో జరిగిన అక్రమాల భారాన్ని ఇప్పుడు నిరుపేద రైతులపై మోపడం అన్యాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అసైన్డ్ భూములను కాపాడుతామని, అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకే పట్టాలు ఇచ్చి రైతుబంధు వంటి పథకాల ప్రయోజనాలు అందిస్తామని ప్రజలకు హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా నిరుపేద మాదిగ రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. ప్రస్తుతం హౌసింగ్ బోర్డుకు భూములు కేటాయించామని చెబుతూ సుమారు పది ఎకరాల భూమిని ఖాళీ చేయాలని రైతులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆయన ఆరోపించారు. స్థానిక ఎమ్మార్వో జానకి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్‌డీవో, హయత్‌నగర్ పోలీసు అధికారులు రైతులను బెదిరిస్తూ, ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, కానీ ఎలాంటి తప్పు చేయని నిరుపేద రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని విష్ణువర్ధన్ కోరారు. దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూములపై రైతుల హక్కులను పరిరక్షించి, వారికి శాశ్వత పరిష్కారం చూపాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మాదిగ రైతుల జీవనోపాధిని కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని భూములపై వారి హక్కులను గుర్తించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్‌రిజిస్టర్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగె విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు.



## వర్షా కాలంలో దెబ్బతిన్న రహదారులను వెంటనే మరమ్మతు చేయాలి



**ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి.**

నిజామాబాద్ జిల్లా

వర్షాకాలంలో రహదారులపై ఏర్పడిన గుంతలను గుర్తించి అత్యవసరంగా మరమ్మతు పనులు చేపట్టాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిపై నడిపల్లి డిచ్ పల్లి గుంతలను మరమ్మత్తులు చేపట్టాలని అదేవిధంగా వర్షాకాలంలో తరచు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ... దెబ్బతిన్న రోడ్లను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. రామడుగు నుంచి కేశారం వరకు రోడ్డు కోతకు గురైన విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో సుమారు రూ.170 కోట్ల వ్యయంతో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులపై అధికారులతో బుధవారం ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. డబ్లింగ్ రోడ్ల నిర్మాణం, వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు, వంతెనలు, తాండాలకు కనెక్టివిటీ కల్పించే రోడ్ల పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. అటవీ శాఖ అనుమతుల కారణంగా పెండింగ్‌లో ఉన్న సిర్కొండ-వేములవాడ శాంతినగర్ రోడ్డు, లొంక రామలింగేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు జిల్లా అటవీ శాఖ అధికారి (DFO), జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. కులస్పూర్, బాడ్సీ ,గ్రామాల అప్రోచ్ రోడ్డు పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే నిజామాబాద్-వర్ని, న్యాల్కల్-ముదక్‌పల్లి, కొలిప్యాక్ రోడ్డు, కాలూరు-ఆకుల కొండూరు రహదారుల అభివృద్ధికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు వెల్లడించారు. లింగాపూర్ వాగుపై వంతెన, గడ్కోల్ బ్రిడ్జి, మోపాల్ నాలుగు లైన్ల రహదారి పనుల సమీక్షించడంతో పాటు. ప్రభుత్వం వద్ద అనుమతుల నిమిత్తం తుదిదశలో ఉన్న కొండూరు,రేకులపల్లి ప్రతిపాదిత వంతెనల పనులను చేపట్టాలని ఆదేశించారు. బాడ్సీచిన్నపూర్ రహదారి పనులను సైతం త్వరితగతిన పూర్తి చేయాలని సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. గుత్తేదారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే నోటీసులు జారీ చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో తరచూ తనిఖీలు నిర్వహించాలని ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్షలో సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ అజ్మీరా రామ, డీఈ గులాబ్, ఏఈఈ గంగాధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఐఆర్ఎస్ అధికారి బలరాం నాయక్ జన్మదినోత్సవ వేడుకలు

**పోటీ పరీక్షల పుస్తకాల పంపిణీ**
**హాజరైన డాక్టర్ వెంకటేష్ చౌహాన్..**

**ముషీరాబాద్, విశాల భారతి:**

ఐఆర్ఎస్ అధికారి, మాజీ సింగరేణి సీఎండీ బలరాం నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం దిల్‌సుఖ్‌నగర్‌లో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు గ్రూప్1, గ్రూప్2, సివిల్స్, ఎస్ఐ, కానిస్టేబుల్ తదితర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు కాంపిటేటివ్ పరీక్షల పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం బలరాం నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహాన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బలరాం నాయక్ పాలమూరు జిల్లాలోని ఒక నిరుపేద గిరిజన కుటుంబం నుంచి వచ్చి, ఎన్నో కష్టాలను అధిగమించి భారతీయ రెవెన్యూ సేవ లో అత్యున్నత స్థానాన్ని అధిరోహించడం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బలరాం నాయక్ తెలంగాణ ట్రీ మ్యాన్ గా పేరొందారని, లక్షలాది మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణలో విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. ప్రకృతిని సంరక్షించడంలో ఆయన చేసిన కృషి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. అదేవిధంగా సింగరేణి సీఎండీగా ఆయన అందించిన సేవలు సంస్థ చరిత్రలో చెరగని ముద్ర వేశాయని, తన సమర్థవంతమైన పరిపాలన, నిజాయితీ, అంకితభావంతో వేలాది మంది సింగరేణి కార్మికుల సంక్షేమానికి కృషి చేయడంతో పాటు సింగరేణి సంస్థకు, ప్రభుత్వానికి విశేషమైన గౌరవాన్ని తీసుకొచ్చారని ప్రశంసించారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని యువత పోటీ పరీక్షల్లో విజయాలు సాధించి సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ నాయక్, రాజశేఖర్, శ్రీమాన్ వినోద్, శివ తదితరులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు పాల్గొని బలరాం నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## ఆగస్టు 6 నుండి ఉచిత యోగ శిక్షణా తరగతులు



**చిట్యాల విశాల భారతి:** శరీర ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంత కోసం ఉచిత యోగ శిక్షణా తరగతులు ఆగస్టు 6వ తేదీ నుండి చిట్యాలలో ప్రారంభం కానున్నాయి. సంకల్ప క్రియా యోగ గురువు శ్రీ రఘు గురూజీ ఈ వివరాలను బుధవారం వెల్లడించారు. చిట్యాలలో నిర్వహించనున్న ఉచిత యోగ శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ.. శరీరం, మనసు ఒక్కటయ్యేందుకు యోగ సాధన తప్పనిసరి అని అన్నారు. యోగాతో ఆరోగ్యం మెరుగుపడంతో పాటు మానసిక ప్రశాంత లభిస్తుందని తెలిపారు. యోగాలో భాగంగా ధ్యానం చేయడం వల్ల మేధస్సు, ఏకాగ్రత పెరుగుతాయని పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా శరీరంలోని అనారోగ్య సమస్యలను దూరం చేసే సులభమైన ఆసనాలను నేర్పిస్తామని గురూజీ చెప్పారు. ఆగస్టు 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు జరిగే ఈ ఉచిత యోగ శిక్షణకు ప్రతి ఒక్కరూ హాజరై తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు, యోగా సాధకులు పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి



**చౌటుప్పల్ విశాల భారతి :** ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మామ, తంగడపల్లికి చెందిన ముస్కు నరేందర్ రెడ్డి మంగళవారం కన్నుమూశారు. విషయం తెలుసుకుని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వెళ్లి,నరేందర్ రెడ్డి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శోకసంద్రంలో మునిగి ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం తంగడపల్లిలో జరిగిన నరేందర్ రెడ్డి అంత్యక్రియల్లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొని, అంతిమ వీడ్కోలు తెలిపారు. అయన వెంట స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురువు స్థానం దైవంతో సమానం

**పాద పూజ చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



**నిజామాబాద్ జిల్లా విశాల భారతి:** ఇందూరు: భారతీయ సాంప్రదాయంలో గురువు స్థానం దైవంతో సమానమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. గురు పూర్ణిమను పురస్కరించుకొని బుధవారం నగరంలోని బింగి కళ్యాణ మండపంలో గురువు కోన సముందర్ శ్రీనాథ్ శర్మ దంపతులకు కుటుంబసమేతంగా పాద పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గురువులు జీవితంలోని అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞాన వెలుగును ప్రసాదిస్తారని పేర్కొన్నారు. వీర సంవత్సరాలుగా భారతదేశంలో కొనసాగుతున్న గురు శిష్య సంప్రదాయానికి ఈరోజు ప్రతీకగా నిలుస్తుంది అన్నారు. అనేకమంది సన్యాసులు యోగులు ఈ రోజున కొత్త దీక్షలో జపాలు సాధనలు ప్రారంభిస్తారని తెలిపారు. గురువే బ్రహ్మ గురువే విష్ణువు గురువే మహేశ్వరుడు. గురువే పరబ్రహ్మ స్వరూపుడన్నారు. గురువులకు పాదపూజ చేయడం, తోచిన దక్షిణ, వస్త్రాలు, పండ్లు, పుస్తకాలు, సమర్పించడం ఆనవాయితీ అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు జీవితానికి అర్థాన్ని నేర్పుతారని అన్నారు. జ్ఞానం వినయం సంస్కారం ధర్మం విలువలను గుర్తు చేసే పవిత్ర పర్వదినం అని వివరించారు. అంతకుముందు మల్లారంలోని దత్త ఆశ్రమాన్ని దర్శించుకున్నారు.

# అక్రమ పాఠశాలపై సీనియర్ జర్నలిస్ట్ ఫిర్యాదు... రంగంలోకి దిగిన MEO..!

- **ఇండస్ట్రియల్ జోన్‌లో అనుమతులు లేకుండా నడుస్తున్న రెజోనెన్స్ స్కూల్‌పై విచారణకు ఆదేశాలు...**
- **అనుమతులు లేకుంటే సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని MEO స్పష్టం**

**నాచారం, జూలై 29 విశాల భారతి**






ఇండస్ట్రియల్ జోన్‌లో ప్రభుత్వ అనుమతులు లేకుండానే కొనసాగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రెజోనెన్స్ (Resonance) పాఠశాలపై సీనియర్ జర్నలిస్ట్ భాస్కర్ చారి ఉప్పల్ మండల విద్యాధికారి (MEO)కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పాఠశాల నిర్వహణ విద్యా చట్టాలు, భవన భద్రతా నిబంధనలు, విద్యార్థుల రక్షణ ప్రమాణాలను ఉల్లంఘిస్తూ కొనసాగుతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, ఇండస్ట్రియల్ జోన్‌లో విద్యాసంస్థ నిర్వహించడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని, పాఠశాలకు అవసరమైన ప్రభుత్వ అనుమతులు, గుర్తింపులు లేకుండానే విద్యార్థులకు బోధన జరుగుతోందని ఆరోపించారు. విద్యార్థుల ప్రాణ భద్రతకు సంబంధించిన ఫైర్ సేఫ్టీ, భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్, ఇతర చట్టబద్ధ పత్రాలు ఉన్నాయా లేదా అనే అంశాలను వెంటనే పరిశీలించాలని కోరారు. అంతేకాకుండా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, ఆర్టికల్ 21(A), ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు చట్టం (RTE Act-2009) ప్రకారం విద్యార్థులకు సురక్షితమైన, గుర్తింపు పొందిన విద్యాసంస్థలోనే విద్య అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఫిర్యాదులో ప్రస్తావించారు.

**ఫిర్యాదులో భాగంగా ఈ క్రింది చర్యలు తీసుకోవాలని MEOను కోరారు:**

- పాఠశాల అనుమతులు, గుర్తింపులపై సమగ్ర విచారణ నిర్వహించడం.
- సంబంధిత శాఖలతో కలిసి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టడం.
- అనుమతులు లేకుండా నిర్వహణ సాగితే వెంటనే పాఠశాలను సీజ్ చేయడం.
- విద్యార్థుల భద్రతకు అవసరమైన అన్ని ప్రమాణాలు పరిశీలించడం.
- బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం.

ఫిర్యాదును స్వీకరించిన ఉప్పల్ MEO, దీనిపై పూర్తి స్థాయి విచారణ చేపడతామని తెలిపారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, పాఠశాలకు చట్టబద్ధమైన అనుమతులు లేకపోతే ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పరిణామంతో ఇండస్ట్రియల్ జోన్‌లో అనుమతులు లేకుండా కొనసాగుతున్న విద్యాసంస్థలపై విద్యాశాఖ దృష్టి సారించినట్లు తెలుస్తోంది. విచారణ అనంతరం అధికారుల చర్యలు ఎలా ఉండబోతున్నాయనే అంశం ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## సీఎన్‌సీ లేజర్ యంత్రంలో చిక్కుకుని కార్మికుడు మృతి



**కాప్రా జూలై 29:విశాల భారతి :** కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్‌లో ఉన్న సుదర్శన్ ఐరన్ ఫాబ్రికేషన్స్ కంపెనీలో బుధవారం జరిగిన పారిశ్రామిక ప్రమాదంలో ఓ కార్మికుడు మృతి చెందాడు. కంపెనీలోని మోల్డింగ్ సీఎన్‌సీ లేజర్ యంత్రం వద్ద విధులు నిర్వహిస్తున్న బత్తుల సురేష్ బాబు (42) ప్రమాదవశాత్తు యంత్రంలో చిక్కుకోవడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న చర్లపల్లి పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో ఫ్యాక్టరీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడి కుటుంబ సభ్యుల రోదనలు అక్కడున్న వారిని కలచివేశాయి. పారిశ్రామిక సంస్థల్లో కార్మికుల భద్రతకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని, యంత్రాల నిర్వహణ సమయంలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని స్థానికులు, సహచర కార్మికులు కోరుతున్నారు.

## అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. భక్తుల రద్దీ**



**అబ్దుల్లాపూర్‌మెట్, విశాల భారతి :** గురుపౌర్ణమి సందర్భంగా అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం ఆధ్యాత్మిక శోభ నెలకొంది. మండల వ్యాప్తంగా ఉన్న సాయిబాబా దేవాలయాలతో పాటు ఇతర ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. గురువును దైవ స్వరూపంగా భావించే భారతీయ సంప్రదాయానికి అనుగుణంగా గురుపౌర్ణమి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచే భక్తులు దేవాలయాలకు చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సాయిబాబా ఆలయాల వద్ద పాలాభిషేకాలు, పుష్పార్చనలు, హారతులు నిర్వహించగా, భక్తులు తమ కుటుంబ సభ్యులతో కలిసి మొక్కులు తీర్చుకుని గురువుల ఆశీర్వాదాలు పొందారు. ఆలయ ప్రాంగణాలు విద్యుత్ దీపాలతో, పూలతోరణాలతో సుందరంగా అలంకరించబడి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో గురుపౌర్ణమి పురస్కరించుకుని భజనలు, సాయినామ సంకీర్తనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. గురుపౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ మహోత్సవాలు అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో భక్తి పారవశ్యాన్ని నింపగా, ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## ఆగస్టు10న జైల్ భరోకు సీపీఎం పిలుపు



**అబ్దుల్లాపూర్‌మెట్, విశాల భారతి :** వచ్చే నెల ఆగస్టు 10న కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య పిలుపునిచ్చారు. బుధవారం అబ్దుల్లాపూర్‌మెట్ మండల సీపీఎం కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని ఆరోపించారు. కార్మికులు, శ్రామికులు, ప్రజలు అధిక సంఖ్యలో జైల్ భరో కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసించాలని కోరారు. కార్మిక వర్గం ఐక్యంగా పోరాడితేనే హక్కులను పరిరక్షించుకోవచ్చని, కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే విధానాలకు సీపీఎం నిరంతరం వ్యతిరేకంగా పోరాడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు గుండె శివకుమార్, బాలరాజు, శ్రీశైలం, ముత్యాలు, భిక్షపతి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర బాబు జన్మదినోత్సవం సందర్భంగా అభ్యుదయ నగర్‌లో మొక్కల నాటకం



**రాజేంద్రనగర్, విశాల భారతి :** అభ్యుదయ నగర్ కాలనీలో ప్రముఖ నాయకుడు నరేంద్ర బాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు పర్యావరణ పరిరక్షణకు సంకల్పంగా మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కాలనీ ప్రజల్లో మంచి స్పందనను పొందింది. ఈ కార్యక్రమంలో కాలనీకి చెందిన బాబూలాల్, మార్క్, లక్ష్మణ్, విజయ్, పద్మనాభన్, రమేష్ తదితరులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. వారు కలిసి కాలనీ పరిసరాలను పచ్చదనంతో నింపే దిశగా ముందడుగు వేశారు. ఈ సందర్భంగా పాల్గొన్నవారు పర్యావరణ పరిరక్షణపై తమ బాధ్యతను గుర్తుచేసుకున్నారు. మొక్కల నాటకం ప్రాముఖ్యతపై మాట్లాడుతూ, చెట్లు మన జీవనానికి ఆవశ్యకమైన శుద్ధ గాలిని అందించడమే కాకుండా, భూగర్భ జలాలను సంరక్షించడం, కాలుష్యాన్ని తగ్గించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడడం వంటి అనేక ప్రయోజనాలు కలిగిస్తాయని తెలిపారు. అలాగే చెట్లు జీవజాలానికి ఆశ్రయంగా నిలుస్తాయని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సామూహికంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో పర్యావరణంపై అవగాహన పెరుగుతుందని, సమాజం ఒకే లక్ష్యం కోసం ఏకమవుతుందని కాలనీవాసులు అభిప్రాయపడ్డారు. ఈరోజు నాటిన ప్రతి మొక్క రాబోయే రోజుల్లో అభ్యుదయ నగర్‌ను మరింత పచ్చగా, స్వచ్ఛంగా మార్చుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా నాయకుల జన్మదినాలను ఈ విధంగా సార్థకంగా జరుపుకోవడం ద్వారా వారి సేవలకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని, సమాజంపై శాశ్వతమైన మంచి ప్రభావాన్ని చూపుతుందని స్థానికులు పేర్కొన్నారు.

### అనుమతులు లేకుండానే మూడేళ్లుగా పాఠశాల నిర్వహణ..?

## ఎంఈవో విచారణకు ఆదేశం..!

- **ఫిర్యాదుతో రంగంలోకి దిగిన విద్యాశాఖ**
- **అనుమతులు లేకుంటే స్కూల్ సీజ్ చేస్తామని ఎంఈవో స్పష్టం**
- **స్కూల్ యూనియన్‌లోని కొందరి అండదండలతోనే నిర్వహణ సాగుతోందనే ప్రచారం**
- **వాస్తవాలు తేల్చాలని డిమాండ్**

**కాప్రా జూలై 29:విశాల భారతి**




ఉప్పల్ మండలం మల్లాపూర్ అశోక్‌నగర్‌లోని ఎస్.వి. మోడల్ స్కూల్ & ప్లే స్కూల్ నిర్వహణపై తీవ్ర ఆరోపణలు వెలువడుతున్నాయి. గత మూడు సంవత్సరాలుగా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే 8వ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నారంటూ మండల విద్యాధికారి (ఎంఈవో) కు లిఖితపూర్వక ఫిర్యాదు అందింది. ఫిర్యాదు నేపథ్యంలో స్పందించిన ఎంఈవో, ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ చేపడతామని తెలిపారు. విచారణలో పాఠశాలకు అవసరమైన అనుమతులు లేవని తేలితే నిబంధనల ప్రకారం పాఠశాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా, ఈ పాఠశాల కొంతమంది స్కూల్ యూనియన్ నాయకుల అండదండలతోనే కొనసాగుతోందనే సమాచారం స్థానికంగా వినిపిస్తోంది. అయితే, దీనిపై కూడా సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యాసంస్థలు కొనసాగితే విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. కాబట్టి విద్యాశాఖ అధికారులు పాఠశాల గుర్తింపు, అనుమతులు, మౌలిక వసతులు, భద్రతా ప్రమాణాలపై సమగ్రంగా పరిశీలించి, నిబంధనల ఉల్లంఘనలు ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. విచారణ అనంతరం ఈ పాఠశాల నిర్వహణపై ఉన్న ఆరోపణలు నిజమా? కాదా? అనేది తేలే అవకాశం ఉంది. అప్పటి వరకు ఈ వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసుల అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది

**రాజేంద్రనగర్, విశాల భారతి :**



రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసుల సమయస్ఫూర్తి, అప్రమత్తతతో ఓ భారీ ప్రమాదం తప్పిన ఘటన రాజేంద్రనగర్ పరిధిలో చోటుచేసుకుంది. పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేలో మెహదీపట్నం వైపు పిల్లర్ నంబర్ 278 సమీపంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న సమయంలో ఈ సంఘటన జరిగింది. వివరాల ప్రకారం, విధుల్లో ఉన్న ట్రాఫిక్ సిబ్బంది ఒక కారు ఇంజిన్ నుంచి అకస్మాత్తుగా మంటలు ఎగసిపడుతున్నట్లు గమనించారు. పరిస్థితి తీవ్రంగా మారే అవకాశం ఉన్నందున వారు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి పరుగెత్తారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణ చర్యలు చేపట్టి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. పోలీసుల వేగవంతమైన చర్యలతో మంటలు కారులోనే నియంత్రించబడి, ఇతర వాహనాలకు వ్యాపించకుండా అడ్డుకట్ట వేయబడింది. దీంతో కారులో ఉన్న ప్రయాణికులు మాత్రమే కాకుండా, అదే మార్గంలో ప్రయాణిస్తున్న ఇతర వాహనదారుల ప్రాణాలు కూడా సురక్షితంగా నిలిచాయి. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు జరగకపోవడం విశేషం. ప్రమాదాన్ని నివారించిన తర్వాత ట్రాఫిక్ పోలీసులు కొద్ది సేపులోనే రహదారిపై ట్రాఫిక్‌ను సాధారణ స్థితికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా స్థానికులు ట్రాఫిక్ పోలీసుల చాకచక్యం, సేవాభావాన్ని ప్రశంసించారు. సమయోచిత చర్యలతో ప్రాణాలను కాపాడిన రాజేంద్రనగర్ ట్రాఫిక్ సిబ్బందిపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## కొకపేటలో ఘనంగా 'ఫ్రెండ్స్ మెడికల్ & జనరల్ స్టోర్' ప్రారంభం




- **ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి**
- **ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**

**రాజేంద్రనగర్, విశాల భారతి :**

గండిపేట మండలంలోని వేగంగా అభివృద్ధి చెందుతున్న కొకపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన "ఫ్రెండ్స్ మెడికల్ & జనరల్ స్టోర్" ను రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టోర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం నిర్వాహకుడు మనోజ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎలుగంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న జనాభా దృష్ట్యా ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండటం అత్యంత అవసరమని పేర్కొన్నారు. నాణ్యమైన ఔషధాలు, సమయానికి అందించే సేవలు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఇలాంటి మెడికల్ స్టోర్లు ఏర్పడటం ద్వారా ప్రజలకు అత్యవసర సమయాల్లో సత్వర సేవలు లభిస్తాయని అన్నారు. వ్యాపారంలో నమ్మకం, నాణ్యత, సేవా భావం ఉంటే దీర్ఘకాలంలో మంచి గుర్తింపు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం అభినందనీయమని, ఇలాంటి వ్యాపారాలు స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. నర్సింగ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ యాదవ్, కౌన్సిలర్ విజయ్, మాజీ సర్పంచ్ యాదగిరి తదితరులు పాల్గొని మనోజ్‌ను అభినందిస్తూ, స్టోర్ విజయవంతంగా నడవాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్టోర్ ప్రారంభోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. కొకపేట ప్రాంతంలో మరిన్ని సేవా కార్యక్రమాలు, వ్యాపార సంస్థలు స్థాపించబడాలని పలువురు ఆకాంక్షించారు. కొత్తగా ప్రారంభమైన ఈ మెడికల్ & జనరల్ స్టోర్ స్థానిక ప్రజలకు సకాలంలో ఔషధాలు, అవసరమైన ఆరోగ్య సంబంధిత వస్తువులు అందిస్తూ సేవలందించనుంది.

## గ్రీన్ గ్రోవ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఘనంగా గురు పూజోత్సవం

**ప్రతి విద్యార్థి గురువులను గౌరవించాలి: బండి వీణ అనిల్ రెడ్డి చైర్మన్**




**చౌటుప్పల్, విశాల భారతి:** భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచే గురు పూజోత్సవ వేడుకలను చౌటుప్పల్ లోని గ్రీన్ గ్రోవ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ గురువుల పట్ల కృతజ్ఞతను చాటుకున్నారు. గురువులకు పుష్పగుచ్చాలు అందజేసి, పాదాభివందనం చేసి ఆశీస్సులు పొందారు. విద్యార్థులు గురువుల గొప్పతనాన్ని, గురుశిష్య సంబంధాన్ని వివరిస్తూ ప్రసంగాలు చేశారు. దేశభక్తి, సంస్కృతి నిండిన పాటలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ బండి వీణ అనిల్ రెడ్డి మాట్లాడుతూ, "తల్లిదండ్రుల తరువాత మన జీవితానికి సరైన దిశ చూపేది గురువులే. విద్యతో పాటు మంచి విలువలు నేర్పించే గురువుల సేవ అమూల్యమైనది. ప్రతి విద్యార్థి గురువులను గౌరవించాలి" అని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సాదుపల్లి లక్ష్మి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొని గురువులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆకట్టుకున్న విద్యార్థులు ఆటపాట

**ఘనంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ఫ్రెషర్స్ డే**



**ముషీరాబాద్, విశాల భారతి:** బాగ్ లింగంపల్లి లోని ఆర్టీసీ కళా భవన్ లో నారాయణగూడ జోన్ కి చెందిన శ్రీ చైతన్య విద్యా సంస్థల 6 క్యాంపస్ లకు చెందిన విద్యార్థుల ఫ్రెషర్స్ డే కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి ఆటపాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సందేశాత్మక సృజనాత్మక నాటకాలు అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉస్మానియా మెడికల్ ప్రిన్సిపాల్ రాజారాం, టాస్క్ ఫోర్స్ డిసిపి వైభవ్ గైక్వాడ్, నేషనల్ నీట్ కోఆర్డినేటర్ వి కుమార్, విద్యా సంస్థల డీన్ శివకుమార్, విద్యాసంస్థల ప్రిన్సిపాల్ లు డాక్టర్ రవీందర్ రెడ్డి, శరత్ బాబు, కేవీ మాధవరావు, కే ప్రవీణ్ కుమార్, ఐఐటీ ప్రిన్సిపాల్ మూర్తి, వర్ధిని, అన్నపూర్ణ దేవి, సరస్వతి, రవి, కార్యక్రమాన్ని అనునిత్యం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డిగ్రీ లెక్చరర్ల సమస్యలను తీర్చాలి

**సీనియార్టీ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలి**




**ముషీరాబాద్, విశాల భారతి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న లెక్చరర్ల పదోన్నతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని క్వాలిఫైడ్ గవర్నమెంట్ డిగ్రీ లెక్చరర్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ టి.ఎస్. ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సంస్థాగత సమస్యలను తీర్చాలని కోరుతూ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బుధవారం క్వాలిఫైడ్ గవర్నమెంట్ డిగ్రీ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ లెక్చరర్ల సీనియార్టీకి అనుగుణంగా పదోన్నతులు ఇవ్వాలని, అనుబంధ ప్రయోజనాలను కల్పించాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన పదోన్నతులను వెంటనే రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల లెక్చరర్ల ప్రమోషన్లలో జరుగుతున్న అన్యాయాలను సరిదిద్దడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ ప్రమోషన్లలో సీనియార్టీ జాబితాను సవరించాలని, అర్హత లేని వారికి పదోన్నతులు ఇవ్వడం వల్ల సీనియర్ లెక్చరర్లకు అన్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కీలకమైన ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని అర్హత కలిగిన లెక్చరర్లకు న్యాయం చేయాలన్నారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలయ్య, సిహెచ్ రాజు, ఆర్ హెచ్ ఆతుర్ సహా పలువురు లెక్చరర్లు ఈ నిరసనలో పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

- **సాయిబాబా ఆలయానికి ఎమ్మెల్యేలు తలసాని, శ్రీగణేశ్.. సినీ నటి పూనమ్ కౌర్**
- **భక్తులకు దివ్య సందేశం ఇచ్చిన సద్గురు సాయి కుమార్ బాబా**



**సికింద్రాబాద్, విశాల భారతి :** గురు పౌర్ణమి సందర్భంగా సికింద్రాబాద్ పద్మారావునగర్ లోని శ్రీసాయివ్యాధి నివారణ ఆశ్రమం లో బుధవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. వేకువ జాము నుంచే వందలాది మంది భక్తులు ఆలయాన్ని సందర్శించి, బాబాను దర్శించుకొని,పూజలు చేశారు. ఆలయంలో కొలువై ఉన్న శ్రీసాయి బాబాకు కుంభాభిషేకం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మహా మృత్యుంజయ హోమం లో భక్తులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస యాదవ్, శ్రీగణేశ్,సినీ నటి పూనమ్ కౌర్ లు ఆలయాన్ని సందర్శించారు. సద్గురు శ్రీ సాయి కుమార్ బాబా ఆధ్వర్యంలో భక్తులకు దివ్య సందేశం ఇచ్చారు. ఈసందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## గురుపౌర్ణమి వేడుకల్లో మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి

- **కొంగర కలాన్ సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు**
- **ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు**




**అబ్దుల్లాపూర్ మెట్, విశాల భారతి :** గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని కొంగర కలాన్ గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ సాయిబాబా దేవాలయంలో బుధవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) పాల్గొని సాయిబాబా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకుల నుంచి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు స్వీకరించిన నాయకులు రాష్ట్ర ప్రజల సంక్షేమం, సుభిక్షం కోసం ప్రార్థించారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గురుపౌర్ణమి భారతీయ సంస్కృతిలో అత్యంత పవిత్రమైన పర్వదినమని పేర్కొన్నారు. గురువులను గౌరవించే సంప్రదాయం ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, శ్రీ సాయిబాబా ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలకు, రంగారెడ్డి జిల్లా ప్రజలకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సాయిబాబా వారి కరుణాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.

## బాగ్ హయత్‌నగర్ స్మశానవాటిక అభివృద్ధికి వినతి

**జోనల్ కమిషనర్‌ను కలిసిన గజ్జి భాస్కర్ యాదవ్.. త్వరలో అభివృద్ధి పనులకు హామీ**



**అబ్దుల్లాపూర్ మెట్, విశాల భారతి :** ఉమ్మడి హయత్‌నగర్ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, ఎల్.బి.నగర్ ఇంచార్జ్ మధు యాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర యాదవ్ కోఆపరేటివ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ గజ్జి భాస్కర్ యాదవ్ బుధవారం ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో (ఐఏఎస్) ను కలిసి బాగ్ హయత్‌నగర్‌లోని మాదిగ సంక్షేమ సంఘం స్మశానవాటిక అభివృద్ధిపై వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గజ్జి భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ... బాగ్ హయత్‌నగర్‌లోని మాదిగ సంక్షేమ సంఘానికి చెందిన స్మశానవాటిక శిథిలావస్థకు చేరుకుందని, ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. అందువల్ల ఆధునిక సౌకర్యాలతో స్మశానవాటికను తక్షణమే ఆధునీకీకరించి అభివృద్ధి చేయాలని జోనల్ కమిషనర్‌ను కోరారు.వినతిపై స్పందించిన జోనల్ కమిషనర్ వికాస్ మహతో, త్వరలోనే సంబంధిత స్మశానవాటికను స్వయంగా సందర్శించి పరిస్థితిని పరిశీలించి, అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ హామీతో స్థానికులు, సంఘ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ స్మశానవాటిక అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించాలని కోరారు.

## చిన్న రావిర్యాలలో గ్రామసభ నిర్వహణ

**గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం అవసరం : సర్పంచ్ పబ్బత్ బాలకిషన్ గౌడ్**




**అబ్దుల్లాపూర్‌మెట్,విశాల భారతి :** అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని చిన్న రావిర్యాల గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారం, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై గ్రామసభలో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పబ్బత్ బాలకిషన్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని, గ్రామసభల్లో ప్రజలు తమ సమస్యలను నిర్మొహమాటంగా తెలియజేస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామాభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సద్దిపల్లి శిరీష శంకర్ రెడ్డి, వార్డు సభ్యులు ఆకిటి రామకృష్ణారెడ్డి, అభవతి బాలయ్య, నారెడ్డి రిషిత సతీష్ రెడ్డి, రాపోలు మల్లేష్, బండారి సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి సునీత, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్,విశాల భారతి :** గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి బుధవారం బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీలో ఉన్న సాయిబాబా దేవస్థానంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిబాబా దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. గురుపౌర్ణమి వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని సాయినాథుని ఆశీర్వాదాలు పొందారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, టెంపుల్ ట్రస్ట్ సభ్యుడు ముదుపు సందీప్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గంగం శివశంకర్, మనోజ్ గౌరీ శెట్టి, ముప్వా సతీష్‌చౌదరి, అర్జున్ గౌడ్, మధుకర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, పోగుల రాంబాబు, సంతోష్ రావు, వెంకటరమణ, ముత్యం రావు, పంది కృష్ణ, శ్రీశైలం, రాజు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, బోయపల్లి శ్రీకాంత్ రెడ్డి, ప్రకాశ్, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ధృవీకరణ..రేపటి ప్రజాస్వామ్య పరిరక్షణ

**బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్**



**సికింద్రాబాద్, విశాల భారతి :** "నేటి ధృవీకరణ..రేపటి ప్రజాస్వామ్య పరిరక్షణ."అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ తెలిపారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధనగర్ డివిజన్ వార్డు కార్యాలయంలోని కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బఎల్ఓ) లు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాను పరిశీలిస్తూ కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేరు సవరణలు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు వంటి ప్రక్రియలను చేపడుతున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మంద జగన్ మాట్లాడుతూ...అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితాలోని వివరాలను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైన మార్పులు చేయించుకోవాలని అధికారులు సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమగ్రంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతకింది మల్లేష్, ఉండేంటి, సచిన్, శీలం సాయి యాదవ్, రాజేష్, పాక సాయి, మస్తాన్ బాబా, బేగారి తుకారాం, యదా క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వల్లారపు పుట్టిన రోజు వేడుకలు

సికింద్రాబాద్, విశాల భారతి : తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ జన్మదినం సందర్భంగా బౌద్ధనగర్ లోని ఆయన నివాసంలో నాయకులు గరిగె ప్రవీణ్ ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# గురు పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొనడం

**కిస్మత్‌పూర్ శ్రీ సాయి గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు**

**రాజేంద్రనగర్, విశాల భారతి :**

రాజేంద్రనగర్ పరిధిలోని కిస్మత్‌పూర్ సాయిబాబా నగర్ కాలనీలో ఉన్న శ్రీ సాయి గణపతి దేవాలయంలో గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక వేడుకలు భక్తి వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందించి, వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనాలు అందజేశారు. గురు పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక ప్రజలకు, భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, గురువుల పట్ల గౌరవం, ఆధ్యాత్మికత మన జీవితంలో ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజల్లో భాగస్వామ్యమయ్యారు. ఆలయం పరిసరాలు భక్తులతో కిక్కిరిసి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి.



## 200 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్



**సేవా కార్యక్రమం నిర్వహించిన మార్వాడీ యువ మంచ్**

**రాజేంద్రనగర్, విశాల భారతి :**

శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ చేయడం అభినందనీయమని రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడమటి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం శివరాంపల్లి దళిత బస్తీ వీకర్ సెక్షన్ కాలనీలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న దాదాపు 200 మంది విద్యార్థులకు హైదరాబాద్ మార్వాడీ యువ మంచ్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి స్వయంగా విద్యార్థులకు పంపిణీ చేసి ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎంతో ప్రతిభావంతులని, వారికి సరైన ప్రోత్సాహం అందితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల చదువుకు ఎంతో తోడ్పడతాయని తెలిపారు. హైదరాబాద్ మార్వాడీ యువ మంచ్ ప్రతినిధులు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను నాయక్, నర్సింహాచారి, కిరణ్, మార్వాడీ యువ మంచ్ ప్రతినిధులు మహేందర్, ఇందిరా, గౌతం, దినేష్, మహేష్, అలాగే నాయకులు మాదూరి ప్రభాకర్ రెడ్డి, దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ



**రెబ్బెన, విశాల భారతి:**

రెబ్బెన మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ బుధవారం ప్రారంభించారు. అనంతరం నూతనంగా నియమితులైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిషన్ గౌడ్‌ను అభినందించి, శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆత్రం సుగుణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో మండల కార్యాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు నిరంతరం కృషి చేయాలని సూచించారు.అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న ఎస్ఐఆర్ ప్రక్రియను మండలంలో వేగవంతంగా పూర్తి చేసి, ప్రతి అర్హులైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా బీఎల్ఏలు, బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ నాయకులు పనిచేయాలని సుగుణ పిలుపునిచ్చారు. నూతన మండల అధ్యక్షుడు కిషన్ గౌడ్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందనే విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ అనిల్ కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా భాయ్,డీసీసీ ప్రధాన కార్యదర్శి గాదెవేణి మల్లేష్,జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె ప్రకాష్ రావు , జిల్లా అధికార ప్రతినిధి దుర్గం రవీందర్ , జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి గౌడ్, సర్పంచులు పాలగాని బుచ్చక్క, పర్వతాలు దుర్గం సంధ్య మహేష్ ,పూదరి లక్ష్మి పురుషోత్తం,మాజీ సర్పంచ్ చెన్న సోమశేఖర్ , మాజీ ఎంపిటిసి మద్దెల సురేందర్, ఐ ఎన్ టి యు సి నాయకులు సంఘం ప్రకాష్ రావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు పస్తం పోశం ఎర్రం తిరుపతి, వార్డ్ సభ్యులు పస్తం రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు కమల్ నాథ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు అన్నా చిటంగుల సంజయ్, పార్వతి సాయి, సూపర్వైజర్లు జాడి ప్రసాద్, ఎర్ర సంతోష్, నాయకులు లింగంపల్లి ప్రభాకర్ అజ్మీరా బలరాం నాయక్,అన్నం రమేష్, బి ఎల్ ఏ లు జాడి కిషోర్, సిరికొండ జనక్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడే సాకారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రూ. 2.52లక్షల ఆర్థిక సాయం



**ఆదిలాబాద్ , విశాల భారతి:**

కీర్తిశేషులు శ్రీ ఆడే సాకారం 10వ వర్ధంతి సందర్భంగా శ్రీ ఆడే సాకారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శ్రీ కృష్ణ హాస్పిటల్ సహకారంతో తల్లిదండ్రులు లేని 25 మంది విద్యార్థులకు మొత్తం రూ.2,52,900 విద్యా సహాయాన్ని అందజేశారు. ఒక్కో విద్యార్థికి రూ.10,116 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించి వారి ఉన్నత విద్యకు చేయూతనిచ్చారు. ఆడే సాకారం ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులుగా అనేక మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడమే కాకుండా, టీఆర్.టీయూ జిల్లా అధ్యక్షులుగా ఉపాధ్యాయుల హక్కుల కోసం విశేషంగా కృషి చేశారని వారు పేర్కొన్నారు. ఆయన సేవలు, విలువలు, సమాజ సేవా దృక్పథాన్ని స్మరించుకుంటూ డా. ఆడే క్రాంతి కుమార్, డా. రజిత, ఆడే సతీష్ కుమార్ ఈ విద్యా సహాయ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. బుధవారం ఈ కార్యక్రమం పట్టణంలోని ఓ గార్డెన్ లో నిర్వహించగా మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్, బోథ్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్, మాజీ ఎంపీ సోయం బాపూరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి చేతులమీదుగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, విద్య ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, తల్లిదండ్రులు లేని విద్యార్థులకు అండగా నిలవడం ఎంతో గొప్ప సేవ అని పేర్కొన్నారు. ఆడే సాకారం ఆశయాలను ఆయన కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాల ద్వారా కొనసాగించడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కలాల్ శ్రీనివాస్, ఆల్ ఇండియా బంజారా సేవాసంఘ్ జాతీయ అధ్యక్షులు భీంరావు ఈఈ, వినాయక్ చౌహాన్, ఉట్నూర్ జేఏసీ నాయకులు రామారావు, పీఆర్.టీయూ గౌరవ అధ్యక్షులు గోవర్ధన్, ఉట్నూర్ సర్పంచ్ ఆడే శీలా, నార్నూర్ సర్పంచ్ ఆడే గజనన్, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, వైద్యులు, సామాజిక సేవకులు,, విద్యార్థులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో యువతి గల్లంతు.. ఇంటి నుంచి బయలుదేరి తిరిగి రాని కల్పన



**రాజేంద్రనగర్, విశాల భారతి :** శంషాబాద్ మండలంలో యువతి గల్లంతైన ఘటన కలకలం రేపింది. శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకోగా, కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దశాపూర్ గ్రామానికి చెందిన కొమ్మగళ్ల పావన్ (28) తన చెల్లెలు కొమ్మగళ్ల కల్పన (25) గల్లంతైనట్లు ఫిర్యాదు చేశారు. కల్పన ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ, గత కొద్ది రోజులుగా షాద్‌నగర్ మండలం చాటన్‌పల్లి గ్రామంలోని ఒక చాక్లెట్ కంపెనీలో పని చేస్తోంది. ఈ క్రమంలో, 28072026 ఉదయం సుమారు 8 గంటల ప్రాంతంలో కల్పన ఇంటి నుండి బయలుదేరి కంపెనీకి వెళ్తున్నానని కుటుంబ సభ్యులకు తెలిపింది. అయితే సాయంత్రం 5:30 గంటలైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే ఆమె మొబైల్ ఫోన్ (7396141552)కు పలుమార్లు కాల్ చేయగా స్విచ్ ఆఫ్‌గా వచ్చినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల వద్ద వెతికినా ఎక్కడా కల్పన ఆచూకీ లభించలేదు. దీంతో అన్న పావన్ శంషాబాద్ పోలీసులను ఆశ్రయించగా, పోలీసులు మహిళ మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. గల్లంతైన కల్పన ఎత్తు సుమారు 5 అడుగులు, చామనచాయ వర్ణం కలిగి ఉండి, తెలుగు మరియు ఇంగ్లీష్ భాషలు మాట్లాడగలదు. ఆమె చివరిసారిగా వైట్ కలర్ టాప్, బ్లాక్ కలర్ ప్యాంట్ మరియు వైట్ చున్నీ ధరించి ఇంటి నుండి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. యువతి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

ఇట్లు,
వై. సురేందర్ రెడ్డిఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పి.ఎస్. శంషాబాద్

## మహిళల ఆర్థికాభివృద్ధికే ఇందిర మహిళా శక్తి పథకం



**కోదాడ, (విశాలభారతి):** మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిర మహిళా శక్తి పథకం ఎంతో దోహదపడుతుందని దొరకుంట గ్రామ సర్పంచ్ పాలకి సురేష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో ఇందిర మహిళా శక్తి యూనిఫారం కుట్టు కేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మహిళా సంఘాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పెద్ద మొత్తంలో బ్యాంకు రుణాలు కల్పిస్తోందని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో వ్యాపారాలు, సూపర్ బజార్లు, రైస్ మిల్లుల వంటి ఆదాయ వనరుల ఏర్పాటుకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే గ్రామ స్థాయిలో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం చేపడుతున్నామని, కొన్ని ప్రాంతాల్లో మహిళా సంఘాల ద్వారా బస్సుల నిర్వహణ వంటి వినూత్న ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు వివరించారు. మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘ బంధం సీసీ చిన్న, సీసీ పరిమళ రాణి, వీఏఓ షకీరా, లీలావతి, కుట్టు మిషన్ ఇంచార్జీలు సాజిద, ఫాతిమా, వినీత, సంఘ బంధం సభ్యులు రాజేశ్వరి, స్వాతి, నవ్య, పర్వీన్, షాహిన్, సల్మా, సుమయ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్‌గా బుడ్డ సురేష్‌ను ధ్రువీకరించాలని బీజేపీ విజ్ఞప్తి



**చౌటుప్పల్ విశాల భారతి:** మున్సిపాలిటీ అధ్యక్షులు కదారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ నేతలు మంగళవారం మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర నాయక్ ని కలిశారు. 18వ వార్డ్ కౌన్సిలర్ బుడ్డ సురేష్ ను బీజేపీ చౌటుప్పల్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ గా ధ్రువీకరించాలని కోరుతూ కమీషనర్ కు మెమోరాండం సమర్పించారు.మున్సిపాలిటీలో బీజేపీకి ఉన్న బలాన్ని దృష్టిలో ఉంచుకుని ఫ్లోర్ లీడర్ గా బుడ్డ సురేష్ ను వెంటనే ధ్రువీకరించాలని నాయకులు కమీషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, అలె చిరంజీవి, పోలేపల్లి ముత్యాలు, గుజ్జుల సురేందర్ రెడ్డి, కాసుల వేంకటేశం, కంచర్ల వెంకట్ రెడ్డి, కాదారి అయిలయ్య యాదవ్, తెలుకుంట్ల శ్రీధర్ పాల్గొన్నారు. వారితో పాటు సర్వేల్ గ్రామ ఉపసర్పంచ్ కట్కూరి భాస్కర్, మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు వంగాల రమాకాంత్ గౌడ్, బూత్ అధ్యక్షులు కాసోజు కనకాచారి, గోపి, కుంభ శ్రీరాములు కూడా ఈ వినతి పత్ర సమర్పణలో పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి కేజీబీవీ పాఠశాలలో అదనపు గదులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**ఖానాపూర్, విశాల భారతి :** ఖానాపూర్ నియోజకవర్గం ఇంద్రవెల్లి మండలంలోని కేజీబీవి పాఠశాలలో 39 లక్షల 15 వేల రూపాయలతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బుధవారం భూమి పూజ చేశారు. ముందుగా టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోంది అని, విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని గుర్తించి, ఉన్నత చదువులు చదువుతూ గొప్ప స్థాయికి చేరుకోవాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేక బోధన అందిస్తూ, సమాజంలో జరుగుతున్న కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులతో కాంట్రాక్టర్ త్వరితగతిన నాణ్యతతో పనులు పూర్తి చెయ్యాలని సూచించారు. పాఠశాల సిబ్బంది పనుల నాణ్యతను నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# తెలుగులో సొంత డబ్బింగ్

పరభాషా నాయికలు తెలుగులో డబ్బింగ్ చెప్పడం ఇప్పడు మామూలు విషయంగా మారింది. నిత్యామీనన్, సమంత, రాశీఖన్నా వంటి అగ్ర తారలు తెలుగులో ఓన్ డబ్బింగ్‌తో ప్రేక్షకుల్ని మెప్పించారు. సొంత గొంతు వల్లే తమ పాత్రలకు సహజత్వం వస్తుందని చాలా మంది నాయికలు నమ్ముతున్నారు. తాజాగా వారి బాటలో అడుగులు వేయనుంది గ్లోబల్‌స్టార్ ప్రియాంకచోప్రా. 'వారణాసి' చిత్రంలో ఈ భామ సొంత గొంతును వినిపించబోతున్నదని ఫిల్మ్‌నగర్ టాక్. రాజమౌళి దర్శకత్వంలో మహేష్‌బాబు కథానాయకుడిగా రూపొందుతున్న ఈ గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్‌పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఓవైపు షూటింగ్‌తో పాటు సమాంతరంగా పోస్ట్‌ప్రొడక్షన్ వర్క్‌ని కూడా పూర్తిచేస్తున్నారు దర్శకుడు రాజమౌళి. ఈ నేపథ్యంలో సొంత డబ్బింగ్ కోసం ప్రియాంకచోప్రా సిద్ధమవుతున్నదని, ఓ ట్యూటర్ సహాయంతో తెలుగుపై పట్టుసాధించేందుకు ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నదని తెలిసింది. దర్శకుడు రాజమౌళి సైతం ప్రియాంకచోప్రాను ఓన్ డబ్బింగ్ కోసం ప్రోత్సహిస్తున్నారట. అన్నీ కుదిరితే ఆమెతోనే డబ్బింగ్ చెప్పించే ఛాన్స్ ఉందని ఇన్‌సైడ్ టాక్. 'వారణాసి' చిత్రంలో మందానికి అనే పాత్రలో ప్రియాంకచోప్రా కనిపించనుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.